

విద్యలో గాలిలో మేడలు వద్దు గట్టి పునాదే ముద్దు...


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




కాంగ్రెస్ అసలు రంగు బయటపడింది


పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 70 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 07-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఏపీకి రూ.1000 కోట్ల పెట్టుబడి

క్యారియర్ ఏసీ పరిశ్రమకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన




- శ్రీసిటీలో క్యారియర్ ఏసీల తయారీ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి
- రూ.1000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు.. 3000 మందికి ఉపాధి అవకాశాలు
- సీఎం చంద్రబాబు తన గదిని 17వ ఫ్లోర్ వద్ద ఉంచుతారని లోకేశ్ సరదా వ్యాఖ్య
- డేటా సెంటర్లను ఆకర్షించడమే కాదు, వాటి తయారీ వ్యవస్థనే నిర్మిస్తున్నామన్న లోకేశ్
- డేటా సెంటర్ల రంగంలో ఏపీ అగ్రగామిగా నిలుస్తుందని ధీమా

ఏపీని పారిశ్రామికంగా, సాంకేతికంగా అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. - మిగతా 2 లో

## వైసీపీ నాయకుల నేరచరిత్రను ప్రపంచస్థాయి ఇన్వెస్టిగేషన్ ఛానల్ బయటపెట్టింది



- ★ వైసీపీ గొడ్డలి పార్టీ, నేరస్థుల పార్టీ అన్న అనురాధ
- ★ ఎర్రచందనం స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డి జగన్ రాజకీయ అనుచరుడని వెల్లడి
- ★ ప్లానెట్ కిల్లర్స్ డాక్యుమెంటరీతో ప్రపంచవ్యాప్తంగా వైసీపీ నేర చరిత్ర బయటపడిందన్న అనురాధ

ప్రపంచస్థాయి ఇన్వెస్టిగేటివ్ ఛానల్ జావా డిస్కవర్ విడుదల చేసిన డాక్యుమెంటరీ వైసీపీ నాయకుల నేరచరిత్రను బయటపెట్టిందని, జగన్ రెడ్డి కిల్లర్ పార్టీ,- మిగతా 2 లో

# రాష్ట్రానికి తరగని ఆస్తి ఇనుప ఖనిజం

- గనులశాఖ అధికారులతో సీఎం సమీక్ష
- రూ.1.9 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.52 లక్షల ఉద్యోగాలకు అవకాశం
- ఇనుప ఖనిజం సద్వినియోగం అయ్యేలా కార్యాచరణ సిద్ధం చేయాలన్న సీఎం
- ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 32 శాతం అత్యధికంగా ఉంది
- ఈ రంగంలో రూ.1.90 లక్షల కోట్ల పెట్టుబడులు
- 1.52 లక్షల ఉద్యోగాలు సృష్టి జరుగుతుందని సీఎం అన్నారు



2లో

రాష్ట్రంలోని ఇనుప ఖనిజ నిల్వలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని ఆదాయం, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు

## అది నిరూపిస్తే రాజీనామా చేస్తా

రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్



- ★ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు
- ★ కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు
- ★ ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి
- ★ ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు

సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. - మిగతా 2 లో

# హైదరాబాద్ మెట్రో విస్తరణపై కీలక అడుగు

నేడు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

- హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశలో ఉన్న వంద శాతం వాటాలను కొనుగోలు చేయడం
- ఈ కీలకమైన ప్రాజెక్టుపై కేంద్రంతో నేరుగా చర్చలు
- ఈ నెల 10వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌కు రానున్నారు
- మొత్తానికి సీఎం ఢిల్లీ పర్యటన అటు మెట్రో అనుమతుల సాధనకు, ఇటు
- ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో కూడా ఆయన భేటీ
- ఆ విజయంలో కీలక పాత్ర పోషించిన పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్



2లో

భాగ్యనగరవాసుల చిరకాల స్వప్నమైన మెట్రో రెండో దశ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు తెలంగాణ ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. మెట్రో రెండో దశకు అవసరమైన అనుమతులను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కేంద్ర ప్రభుత్వానికి అధికారికంగా లేఖ రాసింది. హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశలో ఉన్న వంద శాతం వాటాలను కొనుగోలు చేయడం ద్వారా, గత నెల 30వ తేదీన ప్రాజెక్టును ప్రభుత్వం తన పూర్తి ఆధీనంలోకి తీసుకుందని రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శికి వివరణాత్మకమైన లేఖను పంపారు. ఈ లేఖలో ప్రధానంగా మెట్రో నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతలను తొలగించే

## అన్నదాతల అరిగోస ప్రభుత్వానికి పట్టదా: బండి సంజయ్



అన్నదాతల బాధలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ నిలదీశారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కొనుగోళ్లు లేక రైతులు అరిగోస పడుతుంటే పట్టించుకోవడం లేదని అన్నారు. అన్నదాతల అరిగోస ప్రభుత్వానికి పట్టదా: బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోసారి విరుచుకుపడ్డారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఫైర్ అయ్యారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోయారని, వడ్ల కొనుగోళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల కన్నీళ్లకు - మిగతా 2 లో

## 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'ను నిలిపివేసిన ట్రంప్


- ఇరాన్‌తో చర్చల్లో పురోగతి
- అందుకే ఈ నిర్ణయమన్న ట్రంప్
- ఇరాన్‌పై దిగ్బంధనం మాత్రం కొనసాగుతుందని స్పష్టీకరణ
- ఇరాన్ సైనిక శక్తిని పూర్తిగా దెబ్బతీశామని వ్యాఖ్య



ఇరాన్‌తో చర్చల్లో పురోగతి సాధించామని, పాకిస్థాన్ వంటి దేశాల అభ్యర్థన మేరకు కీలక నిర్ణయం తీసుకున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. హర్మూజ్ జలసంధిలో అమెరికా- మిగతా 2 లో

## అమెరికా నౌకలపై డాల్ఫిన్లతో దాడికి ఇరాన్ కుట్ర?

- అసలు విషయం చెప్పిన యూఎస్
- హర్మూజ్ జలసంధిలో అమెరికా నౌకలపై దాడికి ఇరాన్ డాల్ఫిన్లను వాడుతుందన్న ప్రచారం
- ఇరాన్ వద్ద డాల్ఫిన్ సైన్యం లేదని స్పష్టం చేసిన అమెరికా రక్షణ మంత్రి
- తమ వద్ద 'కామికేజ్ డాల్ఫిన్లు' ఉన్నాయో లేదో చెప్పలేనంటూ వ్యాఖ్య
- మైన్లను గుర్తించేందుకే అమెరికా డాల్ఫిన్లను వాడుతోందని వెల్లడి



హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలకు ఇరాన్ మైన్లతో అంతరాయం కలిగించవచ్చన్న ఆందోళనల మధ్య, అమెరికా నౌకాదళాన్ని ఎదుర్కొనేందుకు టెహ్రాన్ "కామికేజ్ డాల్ఫిన్లను" రంగంలోకి - మిగతా 2 లో

## ఆమెను బయటకు గెంటేయండి



- ఓడిపోయినా కుర్చీ వదలని దీదీపై సీనియర్ న్యాయవాది సంచలన వ్యాఖ్యలు!
- ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజీనామా చేసేది లేదని మమతా బెనర్జీ స్పష్టీకరణ
- మమత వైఖరి ప్రజాస్వామ్య వ్యవస్థకే సవాల్ అన్న సీనియర్ న్యాయవాది మహేశ్ జెఠ్మలానీ
- ఎన్నికల ఫలితాల ధ్రువీకరణ తర్వాత ఆమె సీఎం ఆఫీసులో చొరబాటుదారు అని వ్యాఖ్య
- మమతను అవసరమైతే పోలీసులతో ఖాళీ చేయించాలని డిమాండ్

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని తక్షణమే పదవి నుంచి బర్తరఫ్ చేయాలనే డిమాండ్ బలంగా - మిగతా 2 లో

# ఒక్క ఓటుతో గెలుపు

- నుంచి 50 శాతానికిపైగా ఓట్లతో విజయాల దాకా
- 2026 ఎన్నికల్లో TVK సంచలన గణాంకాలు
- చాలా స్థానాల్లో టీవీకే అభ్యర్థులకు 50 శాతానికిపైగా ఓట్లు
- డీఎంకే, అన్నా డీఎంకేలపై తిరుగులేని విజయాలు
- డీఎంకే కంచుకోట చెన్నైలోనూ హవా
- తమిళనాడు రాజకీయ సమీకరణాలను మార్చేలా ఫలితాలు



2లో

అసెంబ్లీ ఎన్నికల్లో హీరో విజయ్‌కు చెందిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) సృష్టించిన సునామీ తమిళనాడు రాజకీయ సమీకరణాలను సమూలంగా మార్చేసింది. తాజా ఎన్నికల ఫలితాలతో ముడిపడిన గణాంకాల్లో ఈవిషయం స్పష్టంగా కనిపిస్తోంది. చాలా అసెంబ్లీ స్థానాల్లో టీవీకే అభ్యర్థులు 50 శాతానికిపైగా ఓట్లను సాధించి తిరుగులేని విజయాల్ని సాధించారు. ఆయా సీట్లలో డీఎంకే, అన్నా డీఎంకే కూటముల అభ్యర్థులు ఇద్దరు కలిసి కూడా 50 శాతం ఓట్లను పొందలేకపోయారు. ఒక చోటనైతే ఒకే ఒక్క ఓటు తేడాతో టీవీకే అభ్యర్థి గెలిచారు. రాష్ట్రంలో రాజకీయ మార్పుకు బాటలు వేసిన ఈ ఆసక్తికర

## విజయ్‌కు మద్దతుగా కాంగ్రెస్

ప్రతిగా రెండు మంత్రి పదవులు?



- విజయ్ పార్టీ టీవీకేకు మద్దతివ్వాలని కాంగ్రెస్ నిర్ణయం
- ముగిసిన డీఎంకే-కాంగ్రెస్ కూటమి బంధం
- త్వరలోనే సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న నటుడు విజయ్
- కాంగ్రెస్ చర్యను 'వెన్నుపోటు'గా అభివర్ణించిన డీఎంకే

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య - మిగతా 2 లో

## అన్నదాతల అరిగోస ప్రభుత్వానికి పట్టదా: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి – బాధ్యులెవరని ప్రశ్నించారు. అకాల వర్షాలు, ఈదురు గాలులతో చాలాచోట్ల వడ్లు కొట్టుకుపోతున్నా ప్రభుత్వంలో చలనం లేదని విమర్శించారు. అన్నదాతల బాధలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా అంటూ కేంద్ర మంత్రి నిలదీశారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కొనుగోళ్లు లేక రైతులు అరిగోస పడుతుంటే పట్టించుకోవడం లేదని బండి సంజయ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతుల ఆరుగాలం కష్టమంతా నీళ్లపాలవుతోందన్నారు. ప్రతి గింజ కొనుగోలుకు కేంద్రమే డబ్బులు ఇస్తుంటే ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బందేమిటని అన్నారు. వడ్లను కొనుగోలు చేసినందుకు కమీషన్ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రమే చెల్లిస్తోందని.. అయినా వడ్ల కొనుగోలులో నిర్లక్ష్యం ఎందుకని మండిపడ్డారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లకు గాను 16 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కూడా కొనలేని దుర్మార్గపు ప్రభుత్వమిది అంటూ విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రికి ఢిల్లీ పర్యటనలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేకపోవడం శోచనీయమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. రైతులు పడుతున్న కష్టాలను ప్రస్తావిస్తే ఎదురు దాడి చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోళ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన వడ్లను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిందే అని.. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. సీఎం సహా మంత్రులంతా యాసంగి వడ్ల కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## ఆమెను బయటకు గెంటేయండి

మొదటి పేజీ తరువాయి – వినిపిస్తోంది. ఎన్నికల్లో ఓటమిపాలైనప్పటికీ రాజీనామా చేసేందుకు నిరాకరించడంపై సీనియర్ న్యాయవాది మహేశ్ జెఠ్మలానీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆమె ప్రవర్తన క్షమించరానిదని, ఇది మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థకే విసిరిన సవాల్ అని అభివర్ణించారు. ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికల సంఘం ఫలితాలను ధ్రువీకరించిన క్షణం నుంచి ముఖ్యమంత్రి తన పదవిని కోల్పోతారు. అయినా ఆమె కుర్చీకి అతుక్కుపోవాలని చూస్తున్నారు. ఇది అవమానకరం. ఆమెకు తగిన గుణపాఠం చెప్పాలి. గౌరవంగా రాజీనామా చేయకుండా మొండికేస్తున్నందున, గవర్నర్ తన అధికారాలను ఉపయోగించి ఆమెను అధికారికంగా బర్తరఫ్ చేయాలి. ఆమె ప్రవర్తన దృష్ట్యా, ఆమెను ఆ పదవి నుంచి తొలగించాలి. ఆఫీస్ నుంచి ఆమెను బయటకు గెంటేయాలి" అని జెఠ్మలానీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆమె ఇప్పటికీ కార్యాలయాన్ని ఆక్రమించుకుంటే, గవర్నర్ పోలీసులను పంపి ఖాళీ చేయించవచ్చని సూచించారు. "ఫలితాలు ధ్రువీకరించిన తర్వాత ఆమె సీఎం కార్యాలయంలో ఒక చొరబాటుదారు మాత్రమే" అని స్పష్టం చేశారు. మరోవైపు తాను ఓడిపోలేదని, అందుకే రాజ్‌భవన్‌కు వెళ్లి రాజీనామా చేయనని మమతా బెనర్జీ ప్రకటించారు. తన పార్టీ నుంచి 100 సీట్లను దొంగిలించారని ఆమె ఆరోపించారు. దీనిపై జెఠ్మలానీ స్పందిస్తూ, ఆరోపణలకు ఆధారాలుంటే కోర్టుకు వెళ్లాలని, అక్కడ కూడా ఆమెకు చుక్కెదురయ్యే అవకాశం ఉందని ఎద్దేవా చేశారు. బెంగాల్ అసెంబ్లీ ప్రస్తుత టర్మ్ ఈ నెల 7తో ముగియనుండటంతో ఈ పరిణామాలు తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి.

## 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'ను నిలిపివేసిన ట్రంప్

మొదటి పేజీ తరువాయి – నేతృత్వంలో చేపట్టిన 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆయన బుధవారం ప్రకటించారు. అయితే, ఇరాన్‌పై విధించిన దిగ్బంధనం మాత్రం పూర్తిస్థాయిలో కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ట్రంప్ సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. "ఇరాన్‌తో తుది ఒప్పందం దిశగా గణనీయమైన పురోగతి సాధించాం. పాకిస్థాన్, ఇతర దేశాల అభ్యర్థన మేరకు 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' కింద నౌకల కదలికలను కొంతకాలం నిలిపివేయాలని నిర్ణయించాం. ఒప్పందం ఖరారవుతుందో లేదో చూసేందుకే ఈ విరామం" అని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు వైట్‌హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ట్రంప్, ఇటీవలి సైనిక చర్యల్లో ఇరాన్ నావికా, వైమానిక దళాలు పూర్తిగా దెబ్బతిన్నాయని వ్యాఖ్యానించారు. వారి సైనిక శక్తిని సర్వనాశనం చేశామని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతోందని, అందుకే ఇరాన్ ఒప్పందం కోసం ముందుకు వస్తోందని ఆయన అన్నారు. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హార్మూజ్ జలసంధి తమ నియంత్రణలోనే ఉందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కూడా స్పష్టం చేశారు. ఇరాన్‌తో చర్చల ఫలితం వెలువడేంత వరకు ఈ తాత్కాలిక విరామం కొనసాగనుంది.c

## అమెరికా నౌకలపై డాల్ఫిన్లతో దాడికి ఇరాన్ కుట్ర?

మొదటి పేజీ తరువాయి – దించనుందంటూ వస్తున్న వార్తలపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ ఊహాగానాలపై అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ స్పందించారు. ఇరాన్ వద్ద అటువంటి డాల్ఫిన్ సైన్యం లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే, అమెరికా వద్ద ఉన్నాయా? అనే ప్రశ్నకు మాత్రం సమాధానం దాటవేశారు. "మా వద్ద కామికేజ్ డాల్ఫిన్లు ఉన్నాయో? లేదో? నేను ధ్రువీకరించలేను. అలా అని ఖండించలేను. కానీ, ఇరాన్ వద్ద మాత్రం అవి లేవని కచ్చితంగా చెప్పగలను" అని ఒక మీడియా సమావేశంలో హెగ్సెత్ అన్నారు. ఏప్రిల్ 30న వాల్ స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన ఒక కథనంతో ఈ చర్చ మొదలైంది. అమెరికా యుద్ధ నౌకలపై దాడి చేసేందుకు ఇరాన్ "మైన్లు మోసుకెళ్లే డాల్ఫిన్లను" ఉపయోగించవచ్చని ఆ కథనం పేర్కొంది. మరోవైపు అమెరికా నౌకాదళం దశాబ్దాలుగా డాల్ఫిన్లను సైనిక అవసరాలకు వినియోగిస్తోంది. యూఎస్ నేవీకి చెందిన "మెరైన్ మమ్మల్ ప్రోగ్రామ్" కింద బాటిల్‌నోస్ డాల్ఫిన్లు, కాలిఫోర్నియా సీ లయన్‌లకు శిక్షణ ఇస్తున్నారు. అయితే, ఇవి ఇరాన్ వాడొచ్చని ప్రచారంలో ఉన్న "కామికేజ్ డాల్ఫిన్ల" వంటివి కావు. అమెరికా డాల్ఫిన్లు కేవలం సముద్ర గర్భంలో మైన్లను గుర్తించి, వాటి లొకేషన్‌ను మార్క్ చేస్తాయి. అంతేగాని, ఆత్మాహుతి దాడులు చేసి ప్రాణాలు త్యాగం చేయవు. "డాల్ఫిన్ల సోనార్ వ్యవస్థ ముందు సైన్స్‌కు తెలిసిన ఏ టెక్నాలజీ సరిపోదు. నీటి అడుగున పనిచేసే డ్రోన్‌లు కూడా వీటికి సాటిరావు" అని ఈ ప్రోగ్రామ్ వెబ్‌సైట్ పేర్కొంది. గతంలో రష్యా తమ నౌకాశ్రయాల భద్రతకు డాల్ఫిన్లను వాడింది. 2000 సంవత్సరంలో ఇరాన్ కూడా కొన్ని డాల్ఫిన్లను కొనుగోలు చేసింది. అయితే, అవి ఇప్పుడు వయసు పైబడటం వల్ల ఉపయోగంలో ఉండే అవకాశం లేదని, ప్రస్తుతం టెహ్రాన్ వద్ద క్రియాశీల డాల్ఫిన్ ప్రోగ్రామ్ ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లేవని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతానికి హార్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నాల్లో అమెరికా డాల్ఫిన్లను ఉపయోగించడం లేదని సీఎన్ఎన్ కథనం పేర్కొంది.

## విజయ్‌కు మద్దతుగా కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి – విజయం సాధించి, డీఎంకే–అన్నాడీఎంకేల ఆధిపత్యానికి గండికొట్టిన నటుడు విజయ్ పార్టీ 'తమిళగ వెట్రి కళగం'(టీవీకే)కు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ నిర్ణయంతో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. టీవీకేకు మద్దతు ఇచ్చే అధికారాన్ని తమిళనాడు కాంగ్రెస్ కమిటీకి (టీఎన్‌సీసీ) అప్పగించినట్లు కాంగ్రెస్ ఎంపీ శశికాంత్ సెంథిల్ తెలిపారు. విజయ్ ప్రభుత్వంలో రెండు మంత్రి పదవులు ఆశిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఎన్డీయే లేదా దాని మిత్రపక్షాలతో కలవకూడదనే షరతును కాంగ్రెస్ పెట్టింది. 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో టీవీకే 108 సీట్లు గెలుచుకుంది. మెజారిటీకి కేవలం 10 సీట్ల దూరంలో నిలిచింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఉన్న 5 సీట్లతో వారి బలం 113కు చేరింది. త్వరలోనే గవర్నర్‌ను కలిసి మద్దతు లేఖను సమర్పించనున్నారు. దీంతో విజయ్ రేపటికల్లా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ తాజా నిర్ణయంతో దశాబ్దాలుగా కొనసాగుతున్న డీఎంకే–కాంగ్రెస్ కూటమి విచ్ఛిన్నమైంది. ఈ పరిణామంపై డీఎంకే తీవ్రంగా స్పందించింది. ఇది 'వెన్నుపోటు' అని డీఎంకే అధికార ప్రతినిధి ఎ. శరవణన్ ఆరోపించారు. తమ మద్దతు లేకుండా కాంగ్రెస్ ఆ ఐదు సీట్లు కూడా గెలిచేది కాదని ఆయన విమర్శించారు.

## వైసీపీ నాయకుల నేరచరిత్రను ప్రపంచస్థాయి ఇన్వెస్టిగేషన్ ఛానల్ బయటపెట్టింది

మొదటి పేజీ తరువాయి – క్రిమినల్ పార్టీ, గొడ్డల పార్టీ, మాఫియా పార్టీకి అధ్యక్షుడని ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచుకొని ఆ కంపెనీలన్నిటిని ఆంధ్రప్రదేశ్‌కి నారా చంద్రబాబునాయుడు ఏ రకంగా తీసుకువస్తున్నారో అందరూ చూస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి ప్రపంచస్థాయి స్మగ్లర్ తో, నేర చరిత్రలతో ఉన్న వ్యక్తులతో సహవాసం చేశారని ఆరోపించారు. వైసీపీ పార్టీని గొడ్డళ్ల పార్టీ అంటుంటే వైసీపీ నేతలు గింజుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎర్రచందనం స్మగ్లింగ్ లో ఉపయోగించే గొడ్డళ్ళన్నీ ఇడుపులపాయ నుంచి వెళ్ళయని వైసీపీ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో, అతడిని గొడ్డలితో ఏడుసార్లు నరికి నరికి చంపారని ఆరోపించారు. అలాంటి పార్టీని గొడ్డల పార్టీ అనకుండా ఏమంటారని ప్రశ్నించారు. 30 క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి ఏ రకంగా బెయిల్ పై తిరుగుతున్నాడో అదే విధంగా అతను అనుచరుడు కొల్లం గంగిరెడ్డి 27 కేసులతో బెయిల్ మీద బయట తిరుగుతున్నాడని మండిపడ్డారు. జగన్ రెడ్డి విజయవాడ, తాడేపల్లిని వదిలిపెట్టి బెంగళూరులోనే కూర్చొని నేరాలు, ఘోరాలు పాల్పడడానికి స్కెచ్‌లు వేసుకుంటున్నారని విమర్శించారు. గొడ్డళ్ల పార్టీకి ప్రజలు ఇప్పటికే 11 సీట్లతో సరైన బుద్ధి చెప్పారని అన్నారు. వైసీపీ సంబంధించిన ఏ నాయకుడిని వెనుక చూసినా ఒక నేర చరిత్ర ఉంటుందని వ్యాఖ్యానించారు. ఇన్వెస్టిగేషన్ ఛానల్ లో మరికొంతమంది వైసీపీ నాయకుల నేర చరిత్రలు రాబోతున్నాయని పంచుమర్తి అనురాధ అన్నారు.

# అది నిరూపిస్తే రాజీనామా చేస్తా

మొదటి పేజీ తరువాయి – వరంగల్, మే 6 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఈరోజు(బుధవారం) వరంగల్ జిల్లాలో జరిగిన బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

### నా సవాల్ స్వీకరించాలి..

ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ నేతలకు రైతన్నల ప్రతాపం చూపించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఒక్క ఊరిలోనైనా సంపూర్ణంగా చేసిందని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ సవాల్‌ను రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారో లేదో చెప్పాలని అన్నారు. సమ్మక్క – సారలమ్మ జాతరలో రూ.70 కోట్ల విషయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా రేవంత్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఇన్నాళ్లూ చేసినవి తప్పుడు ఆరోపణలని తేలిపోయిందని.. ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. మేడిగడ్డను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి పేల్చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. కానీ యూరియా బస్తాలు ఇచ్చేది మాత్రం తెలియదని కేటీఆర్ విమర్శించారు.

### కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ బోగస్..

బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. కానీ యూరియా బస్తాలు ఇచ్చేది తెలియదా అని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలో బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారని సెటైర్లు గుప్పించారు. రాహుల్‌గాంధీ గతంలో వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో సభ పెట్టారని ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాడు మాట్లాడిన స్పీచ్ సభలో ప్రదర్శించామని.. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో 34హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్ ఒక బోగస్ పత్రం, చిత్తుకాగితమని విమర్శించారు. ఒట్టుపెట్టి ఓట్లు అడిగి రేవంత్‌రెడ్డి నయవంచన చేశారని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ రైతు సదస్సు పెడితే అక్కడ మైగా రైతు మేళా పెట్టారని ఎద్దేవా చేశారు. అది మెగా రైతు మేళా కాదని.. దగా రైతు మేళా అని విమర్శించారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఫొటోలు పోలీసుస్టేషన్ల దగ్గర గోడలపై అతికించి... వీళ్లు దొంగలని రాయాలని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్.. కరోనా కంటే డేంజర్ అని సెటైర్లు గుప్పించారు. అన్నదాతలందరికీ రైతు బీమాను ఇవ్వని దుర్మార్గుడు రేవంత్‌రెడ్డి అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు.

# ఏపీకి రూ.1000 కోట్ల పెట్టుబడి

మొదటి పేజీ తరువాయి – ఇందులో భాగంగా తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో ప్రపంచ ప్రసిద్ధ ఎయిర్ కండిషనర్ల తయారీ సంస్థ 'క్యారియర్ గ్లోబల్' యూనిట్‌కు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు కోసం క్యారియర్ సంస్థ సుమారు రూ. 1,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,000 మందికి ఉపాధి, జీవనోపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... క్యారియర్ కేవలం ఒక కంపెనీ కాదని, ప్రపంచ శీతలీకరణ సాంకేతికతలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మార్గదర్శి అని ప్రశంసించారు. తన జీవితంలో కొనుగోలు చేసిన మొట్టమొదటి ఏసీ కూడా క్యారియర్ బ్రాండ్‌దేనని ఆయన గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకుంటూ, సీఎం చంద్రబాబు నాయుడు తన గదిని ఎప్పుడూ 17 డిగ్రీల సెల్సియస్ వద్ద చల్లగా ఉంచుకోవడానికి ఇష్టపడతారని, ఇప్పుడు ఆ గదిలో కూడా క్యారియర్ ఏసీనే ఉందని లోకేశ్ సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో సభలో నవ్వులు పూశాయి.

### డేటా సెంటర్ల తయారీ హబ్‌గా ఏపీ

అనంతరం మంత్రి లోకేశ్ రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలపై తన దార్శనికతను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్‌ను కేవలం డేటా సెంటర్లను ఆకర్షించే రాష్ట్రంగా కాకుండా వాటికి అవసరమైన పూర్తి తయారీ పర్యావరణ వ్యవస్థను (ఎకోసిస్టమ్) నిర్మించే హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "మేం కేవలం డేటా సెంటర్లను నిర్మించడం లేదు, వాటికి అవసరమైన పూర్తి వ్యవస్థను ఇక్కడే నిర్మిస్తున్నాం" అని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో తీవ్రమైన పోటీ నెలకొని ఉందని, ఈ రేసులో ఏపీ ముందు వరుసలో నిలుస్తుందని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. డేటా సెంటర్లకు అత్యాధునిక కూలింగ్ సిస్టమ్స్, అధిక సామర్థ్యం గల చిల్లర్లు, పవర్ ఎలక్ట్రానిక్స్, ప్రెసిషన్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటివి అత్యంత కీలకమని, వీటికి అవసరమైన బలమైన సహాయక పర్యావరణ వ్యవస్థను నిర్మించడంపై దృష్టి సారించామని వివరించారు. ఈ బృహత్తర లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌ను, శ్రీసిటీని ఎంచుకున్నందుకు క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్‌కు ఆయన స్వాగతం పలికారు. ఈ పెట్టుబడి రాష్ట్ర డిజిటల్, పారిశ్రామిక అభివృద్ధిని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు. క్యారియర్ వంటి సంస్థల రాకతో, డేటా సెంటర్లకు అవసరమైన కీలక పరికరాల తయారీ స్థానికంగానే జరిగి, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంటుందని మంత్రి లోకేశ్ తెలిపారు.

# ఒక్క ఓటుతో గెలుపు

మొదటి పేజీ తరువాయి – **ఎన్నికల గణాంకాలతో పరిశీలనాత్మక కథనమిది.**

### ఎన్ మేరీ విల్సన్ : 53.97 శాతం ఓట్లతో గెలుపు

డాక్టర్ రాధాకృష్ణన్ నగర్ అసెంబ్లీ స్థానంలో టీవీకే అభ్యర్థి ఎన్ మేరీ విల్సన్ అద్భుత విజయాన్ని సాధించారు. ఈ స్థానంలో పోలైన మొత్తం ఓట్లలో అత్యధికంగా 53.97 శాతం ఓట్లను మేరీ విల్సన్ పొందడం విశేషం. ఇక డీఎంకే కూటమి అభ్యర్థికి 26.56 శాతం, ఏఐఏడీఎంకే కూటమి అభ్యర్థికి 14.8 శాతం ఓట్లు పడ్డాయి. అంటే డీఎంకే, అన్నా డీఎంకే కూటముల అభ్యర్థులు ఇద్దరు కలిసి కూడా 41.4 శాతం ఓట్లనే పొందగలిగారు. ఇక్కడ రెండో స్థానంలో నిలిచిన అభ్యర్థి కంటే విల్సన్ ఏకంగా 27.41 శాతం ఓట్లను ఎక్కువగా పొందారు.

### ఎంఎల్ విజయప్రభు : 52.61 శాతం ఓట్లతో గెలుపు

మాధవరం స్థానంలో పోలైన మొత్తం ఓట్లలో 52.61 శాతం ఓట్లు టీవీకే అభ్యర్థి ఎంఎల్ విజయప్రభుకే పడ్డాయి. ఇతర పార్టీల అభ్యర్థులంతా కలిసి 47 శాతం ఓట్లనే సాధించారు. షోలింగనల్లూరు, మధురవాయల్ సీట్లలోనూ టీవీకే అభ్యర్థులు ఈసీఆర్ పి శరవణన్, రేవంత్ చరణ్‌లు సైతం ఇదే విధంగా 50 శాతానికిపైగా ఓట్లను సాధించి గెలిచారు. డీఎంకే, అన్నా డీఎంకే కూటముల అభ్యర్థులను రెండో, మూడో స్థానాలకు నెట్టేశారు.

### తిరుప్పూర్ (ఉత్తర) : 69992 ఓట్ల మెజారిటీ

తిరుప్పూర్ (ఉత్తర) అసెంబ్లీ స్థానంలో టీవీకే అభ్యర్థి వీ సత్యభామ 131401 ఓట్లు పొందారు. ఇక్కడ రెండో స్థానంలో నిల్చిన అన్నాడీఎంకే అభ్యర్థిపై 69992 ఓట్ల తేడాతో ఆమె గెలిచారు. అన్నా డీఎంకే అభ్యర్థికి 61,409 ఓట్లు, డీఎంకే కూటమి అభ్యర్థికి 53964 ఓట్లు మాత్రమే పడ్డాయి.

### డీఎంకే కంచుకోట చెన్నైలోనూ హవా

చెన్నై, దాని శివారు ప్రాంతాల్లోని అసెంబ్లీ స్థానాలు డీఎంకే కంచుకోటల లాంటివి. వాటిలోనూ టీవీకే హవా వీచింది. డీఎంకే అగ్రనేతలు ఉదయనిధి స్టాలిన్, పీకే శేఖర్‌బాబు పోటీ చేసిన చెపాక్ –తిరువల్లికేని, హార్బర్ నియోజకవర్గాలు మినహా ఇతర స్థానాల్లో హీరో విజయ్ పార్టీ ఆధిపత్యం చెలాయించింది. చెన్నైలోని అన్ని నియోజకవర్గాల్లో స్థిరంగా 45 శాతానికిపైగా మెజారిటీతో టీవీకే అభ్యర్థులు గెలిచారు. పెరంబూర్, తిరువొత్తియూర్, పూనమల్లి, ఆవడి, అంబత్తూర్ స్థానాల్లోనైతే టీవీకే అభ్యర్థులు 50 శాతానికిపైగా మెజారిటీని పొందారు. చెన్నై శివారులోని తిరుత్తని అసెంబ్లీ స్థానంలో అన్నా డీఎంకే అభ్యర్థి జి.హరి 5,793 ఓట్ల తేడాతో గెలిచారు. ఇక్కడ రెండో స్థానంలో టీవీకే అభ్యర్థి ఎం సత్యకుమార్ నిలిచారు. ఒకవేళ ఈ సీటును కూడా టీవీకే గెల్చుకొని ఉంటే, 1 నుంచి 17 వరకు వరుసగా ఉన్న అన్ని నియోజకవర్గాలను ఆ పార్టీ కైవసం చేసుకొని ఉండేది.

### చాలా సీట్లలో 40 నుంచి 45 శాతం ఓట్లు

టీవీకే స్థిరంగా 40 నుంచి 45 శాతం ఓట్లను సాధించిన ఇతర కీలక అసెంబ్లీ స్థానాల జాబితా కూడా పెద్దగానే ఉంది. ఇందులో మదురైలోని అన్ని ప్రధాన డివిజన్ల (ఉత్తర, దక్షిణ, మధ్య, పశ్చిమ, తూర్పు)తో పాటు పారిశ్రామిక కేంద్రాలైన కోయంబత్తూరు నార్త్, తిరుప్పూర్ నార్త్ ఉన్నాయి. ఈ సీట్లలో టీవీకే అభ్యర్థులు సగటున 40 శాతం నుంచి 45 శాతం ఓట్లను పొందారు.

### టీవీకే అధినేత విజయ్ ఓట్ల వాటా

టీవీకే అధినేత విజయ్ పెరంబూర్ నియోజకవర్గంలో 58.89 శాతం ఓట్లను సాధించారు. అయితే గతంలో ఇంత కంటే ఎక్కువ ఓట్ల వాటాను పొందిన నేతలు కూడా ఉన్నారు. 2021 తమిళనాడు ఎన్నికల్లో డీఎంకేకు చెందిన ఐ. పెరియసామి అత్తూరు నియోజకవర్గంలో 72.11 శాతం ఓట్లతో గెలిచారు. డీఎంకేకు అన్ని అసెంబ్లీ స్థానాల్లో గత కొన్ని దశాబ్దాలుగా క్షేత్రస్థాయిలో బలమైన నాయకత్వం, క్యాడర్ ఉన్నాయి. కానీ పార్టీని ఏర్పాటు చేసిన కొన్ని నెలల్లోనే జరిగిన తొలి ఎన్నికల్లో విజయ్ ఏకంగా 58.89 శాతం ఓట్లను సాధించడం గొప్ప విషయం. ఓ వైపు టీవీకే పార్టీని నడుపుతూ, మరోవైపు పెరంబూర్ నియోజకవర్గంలో ప్రజలందరినీ తన వైపు తిప్పుకోవడంలో విజయ్ సఫలమయ్యారు.

### టీవీకే ఎదుట భౌగోళిక, సామాజిక సవాళ్లు

ఈ ఎన్నికల్లో టీవీకే చరిత్రాత్మక విజయాలను సాధించినప్పటికీ అది పలు భౌగోళిక, సామాజిక సవాళ్లను అధిగమించాల్సి ఉంది. కావేరీ డెల్టా, డీప్ సౌత్ ప్రాంతాల్లో హీరో విజయ్ రాజకీయ పార్టీ గణనీయమైన పోటీని ఎదుర్కొంది. తిరువణ్ణామలై, ధర్మపురి, తంజావూరు వంటి గ్రామీణ ప్రాంతాల్లో ఆ పార్టీ అభ్యర్థులు అంతగా రాణించలేకపోయారు. ఆయా సీట్లలో అన్నాడీఎంకే, డీఎంకే పట్టును నిలుపుకున్నాయి. ఇక ఆర్కాట్ స్థానంలో అన్నా డీఎంకేకు చెందిన ఎస్.ఎం. సుకుమార్ విజయం సాధించారు. వానియంబాడి సీటులో ఐయూఎంఎల్ పార్టీ అభ్యర్థి చేతిలో టీవీకే అభ్యర్థి ఓడిపోయారు. దిండిగల్, తిట్టకుడి స్థానాల్లో టీవీకే అభ్యర్థులు సగటున 1.5 శాతం ఓట్ల తేడాతో విజయాల్ని కోల్పోయారు. దీన్నిబట్టి టీవీకే ప్రభంజనం బలంగానే ఉన్నప్పటికీ, ఆ పార్టీ పలు భౌగోళిక, సామాజిక సవాళ్లను అధిగమించాల్సి ఉందని తేటతెల్లమైంది. మొత్తంమీద తమిళనాడు రాజకీయ చరిత్రలో టీవీకే పెను సంచలనంగా మారింది. అనూహ్య ఫలితాలతో రాష్ట్ర రాజకీయాలకు కొత్త ప్రత్యామ్నాయాన్ని హీరో విజయ్ చూపించారు. డీఎంకే, అన్నాడీఎంకేలను రాజకీయంగా అధిగమించే సత్తా తనకు ఉందని నిరూపించారు.

# రాష్ట్రానికి తరగని ఆస్తి ఇనుప ఖనిజం: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి – ఆదేశించారు. గనుల శాఖపై ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్రంలోని మొత్తం 17 ఐరన్ ఓర్ బ్లాకులకు గాను ఇప్పటికే కేటాయించినవి మినహా, మిగిలిన బ్లాకులను వివిధ సంస్థలకు కేటాయించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. 2030 నాటికి ఏడాదికి 30 మెట్రిక్ టన్నులు, 2035 నాటికి ఏడాదికి 113 మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలన్నారు. రాబోయే రోజుల్లో ఐరన్ ఓర్ వినియోగం అనేది 4 రెట్లు పెరిగే అవకాశం ఉందని, రాష్ట్రాన్ని స్టీల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఇనుప ఖనిజం లభ్యత అద్భుత అవకాశంగా ఉందని అన్నారు. ఈ రంగంలో రూ.1.90 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.52 లక్షల ఉద్యోగాలు సృష్టి జరుగుతుందని సీఎం అన్నారు. తక్కువ గ్రేడ్ మాగ్నటైట్ ఖనిజాన్ని ప్రాసెస్ చేయడానికి ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని నిర్దేశించారు. ఖనిజాల అన్వేషణ వేగంగా చేపట్టడంతో పాటు, లీజుల అనుమతులు త్వరితగతిన మంజూరు చేసేలా అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం పెంచే దిశగా: రాష్ట్రంలో దాదాపు 1,938 మిలియన్ టన్నుల వరకు ఐరన్ ఓర్ నిల్వలు కలిగి ఉండటంతో అధిక ఆదాయం పొందేందుకు అవకాశం ఉందని సీఎం అన్నారు. ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా సంస్థ 17.8 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తుండగా, రాయలసీమలో జేఎస్‌డబ్ల్యు సంస్థ కూడా భారీ ప్లాంట్ ఏర్పాటు చేయనుందని వెల్లడించారు. 2035 నాటికి వీటి సామర్థ్యం ఏడాదికి 20 మెట్రిక్ టన్నులకు పైగా ఉంటుందన్నారు. దీంతో రాష్ట్రంలో ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం పెంచే దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రధాన ఖనిజ రాష్ట్రాల కంటే ఇది అత్యధిక వృద్ధి: 2025-26లో లక్ష్యాన్ని మించి గనుల శాఖలో 108 శాతం ఆదాయాన్ని ఆర్జించినట్టు అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో గనుల శాఖ రూ3,416 కోట్లు ఆదాయం సాధించింది. ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 32 శాతం అత్యధికంగా ఉంది. కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్,రాజస్థాన్ వంటి ప్రధాన ఖనిజ రాష్ట్రాల కంటే ఇది అత్యధిక వృద్ధి. 2026-27 సంవత్సరానికి గత ఏడాది కంటే 36 శాతం అధికంగా 4,650 కోట్ల లక్ష్యాన్ని సమీక్షలో నిర్ణయించారు. గనుల శాఖలో ఆదాయం పెంచేందుకు మైనింగ్ లీజుల ఆపరేషనలైజేషన్, లైమ్ స్టోన్ ఉత్పత్తి పెంపు, కొత్త లీజుల మంజూరు వంటి చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. 108 శాతం రాబడి: గనులశాఖ రాబడి పెరిగేలా చూసేందుకు అన్ని గనుల్లో తవ్వకాలు కొనసాగేలా చూడాలని సీఎం ఆదేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో గనులశాఖ 108 శాతం ఆదాయం పొందినట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఆ ఏడాదిలో రూ.3,416 కోట్ల రాబడి వచ్చినట్లు వెల్లడించారు. 2026-27లో రూ.4,650 కోట్లు లక్ష్యంగా నిర్ణయించారు. సమీక్షలో గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ప్రభుత్వ సలహాదారు సతీష్ రెడ్డి, గనులశాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఏపీఎండీసీ ఛైర్మన్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో విస్తరణపై కీలక అడుగు

మొదటి పేజీ తరువాయి – ప్రయత్నం చేశారు. ఇప్పటివరకు మొదటి దశ మెట్రోను ఎల్అండ్‌టీ సంస్థ నిర్వహిస్తుండటంతో, రెండో దశ విస్తరణ సమయంలో ఆపరేషన్ల పరంగా సమన్వయ లోపం ఏర్పడవచ్చని కేంద్రం గతంలో కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అయితే, ఇప్పుడు మొదటి దశ ప్రాజెక్టు మొత్తం ప్రభుత్వం చేతుల్లోకి రావడంతో ఆ సాంకేతిక అభ్యంతరాలు పూర్తిగా తొలగిపోయాయని రాష్ట్ర ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. రెండో దశలోని 'ఏ' మరియు 'బి' భాగాలకు సంబంధించి మొత్తం ఏడు మార్గాల సమగ్ర ప్రాజెక్టు నివేదికలను (ఖా=ం) వెంటనే ఆమోదించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. మెట్రో రెండో దశ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాదిన్నర కాలంగా కేంద్ర అనుమతుల కోసం ఎదురుచూస్తోంది. 2024 నవంబర్‌లోనే దీనికి సంబంధించిన ప్రతిపాదనలు, డీపీఆర్‌లను కేంద్రానికి సమర్పించినప్పటికీ, మొదటి దశను నిర్వహిస్తున్న ఎల్అండ్‌టీతో స్పష్టమైన ఒప్పందం ఉండాలని కేంద్రం మెలిక పెట్టింది. ఇప్పుడు ప్రభుత్వమే యజమానిగా మారడంతో, ఒకటి మరియు రెండో దశలు రెండూ ప్రభుత్వ పర్యవేక్షణలోనే ఉండబోతున్నాయి. దీనివల్ల నిర్మాణ ప్రక్రియ, తదుపరి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని రాష్ట్రం భావిస్తోంది. ఈ కీలకమైన ప్రాజెక్టుపై కేంద్రంతో నేరుగా చర్చలు జరిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఆయన ఢిల్లీకి బయలుదేరనున్నారు. జాతీయ రాజధానిలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలిసి, మెట్రో మొదటి దశ స్వాధీనం ప్రక్రియ గురించి వివరించనున్నారు. రెండో దశ విస్తరణకు ఆమోదం తెలపాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక వినతిపత్రాన్ని ఆయన అందజేయనున్నారు. కేంద్ర అనుమతులు లభిస్తే ఈ భారీ ప్రాజెక్టుకు నిధుల సేకరణ సులభతరం కానుంది. మెట్రో విస్తరణకు అవసరమైన రుణాలను అందించేందుకు 'జైకా' (జీ×జూ), 'ఏడీబీ' (ూణదీ) వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకరించాయి. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇస్తే, పనులు ప్రారంభించడానికి మార్గం సుగమం అవుతుంది. కాగా, ఈ నెల 10వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌కు రానున్నారు. ఆ పర్యటనలో కూడా మెట్రో రెండో దశ అంశంతో పాటు రాష్ట్రానికి రావాల్సిన ఇతర పెండింగ్ ప్రాజెక్టులపై ప్రధానితో సీఎం రేవంత్ చర్చించనున్నారు. మొత్తానికి సీఎం ఢిల్లీ పర్యటన అటు మెట్రో అనుమతుల సాధనకు, ఇటు రాజకీయ సమన్వయానికి వేదికగా మారనుంది. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో కూడా ఆయన భేటీ కానుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. కేరళలో యూడీఎఫ్ ఘన విజయానికి రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో, అక్కడి సీఎం ఎంపికపై జరుగుతున్న చర్చలు, ప్రత్యేకించి కేసీ వేణుగోపాల్ పేరు వినిపిస్తున్న నేపథ్యంలో ఈ పర్యటనకు మరింత రాజకీయ ప్రాధాన్యతను తీసుకొచ్చాయి.

## అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి మాతృవియోగం

పాలచర్ల అనంతలక్ష్మి దివంగతికి ప్రగాఢ సంతాపం




**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 06 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటకు చెందిన ఆధ్యాత్మిక, సామాజిక సేవా తత్పరులు, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాలచర్ల నాగేంద్ర చౌదరి మాతృమూర్తి పాలచర్ల అనంతలక్ష్మి బుధవారం ఉదయం శివైక్యం చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది అని పలువురు ప్రముఖులు అన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. అనంతలక్ష్మి నిరాడంబర జీవితం గడుపుతూ కుటుంబానికి ఆదర్శంగా నిలిచారు. ఆమె మృతి పాలచర్ల కుటుంబానికి తీరని లోటు అని ఈ సందర్భంగా కూటమి నాయకులు, పలువురు ప్రముఖులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అనంతలక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ సత్యదేవుడు వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము అని పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

## పదవ తరగతిలో 570 మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రతిభా పారితోషకాలు... రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 06 (అఖండ భూమి న్యూస్):** ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో 570 నుంచి ఆపైన మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, ఉపకార వేతనాలు అందిస్తున్నామని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) బుధవారం స్థానిక సర్వీస్ రోడ్ లోని తన కార్యాలయంలో మీడియాకు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ దుండి రాకేష్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కొండబాబు తెలిపారు. ఈనెల 17వ తేదీలోగా గూగుల్ ఫారం ద్వారా విద్యార్థిని విద్యార్థులు వివరాల నమోదు చేసుకోవాలన్నారు గూగుల్ లింక్ కోసం మమ్మల్ని సంప్రదించాలన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సారధ్యంలో ఆర్యవైశ్యులను అన్ని విధాల ఆదుకుంటున్నారని సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు అన్నారు.

## వివాహ వేడుకల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి





**పత్తికొండ మే 06 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని హోసూర్ గ్రామం వై యస్సార్ పార్టీ కసిబిసి భగవంతు కు మారుడు రామకృష్ణ వివాహానికి మహా త్మ యోగి లక్ష్మీనరసింహస్వామి దేవా లయము నందు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు అలాగే తుగ్గ లి మండలం పెండేకల్లు గ్రామం చికెన్ పెద్దయ్య కుమారుడు వివాహానికి.తుగ్గ లి మండలం ముక్కెల్ల గ్రామం రాధారెడ్డి కుమారుడు వివాహానికి పత్తికొండ పట్ట ణం గోపాల్ ప్లాజానందు.పత్తికొండ మం డలం పుచ్చకాయలమాడ వైఎస్ఆర్ పా ర్టీ నాయకులుమోహన్ కృష్ణ అన్న కాశీ నాథ్ కుమారుడు వివాహానికి.ఎం కన్వె న్షన్ నందు హాజరై నూతన వధూవరు లను ఆశీర్వదించిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

## పెండ్లి మాన్ తాండా మారెమ్మ ఊరు దే వరకు హాజరైన. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి



**పత్తికొండ మే 06 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ మండలం పెండ్లిమాన్ తాండ గ్రామంలో మారెమ్మ ఊరుదేవరకు బుధ వారం కార్యక్రమంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పాల్గొని మా రెమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ వైయస్సార్ పార్టీ నా యకులు బాబు నాయక్,చిన్నరంగడు శాలువతో సన్మానించారు.ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్,ఎంపీపీ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర కమిటీ నా యకులు,జిల్లాకమిటీ నాయకులు,మా జీ సర్పంచులు, కో ఆప్షన్ మెంబర్,టౌన్ ప్రెసిడెంట్, కార్యకర్తలుపాల్గొన్నారు

## పొలం యజమానుల అనుమతి లేకుండా సర్వే రాళ్లు వేస్తారా. సిపిఐ కందిమల్ల సైదారావు



**మాచవరం మే 06 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం ఆకు రాజు పల్లి శివారులో మొర్జంపాడు గ్రామానికి చెందిన కందిమల్ల కోటేశ్వరమ్మ పొలంలో అనుమతులు లేకుండా సర్వే రాళ్లు వేశారని బాధితురాలు బుధవారం మాచవరం తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా గురజాల నియోజకవర్గం సిపిఐ రైతు కూలీ సంఘం కార్యదర్శి కందిమల్ల సైదారావు మాట్లాడుతూ ఎకరం 10 సెంట్లు భూమి ఉందని ఈ భూమికి సంబంధించి కందిమల్ల చెంచమ్మ కొత్త నరసింహారావు సరైన కొలతలు లేకుండా వారు ఇష్టానుసారంగా వచ్చి పొలం గట్లను జరిపారని ఈ విషయంలో సంబంధం లేని వ్యక్తులు వెంకట్రావు నరసింహారావు శ్రీను సర్వేర్ అనూష కలసి హద్దులను ఏర్పాటు చేశారని అన్నారు వెంటనే రెవిన్యూ అధికారులు కందిమల్ల కోటేశ్వరమ్మ పొలం హద్దులను సర్వే ప్రకారం రాళ్లు ఏర్పాటు చేయాలని తహాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు

# ఘనం గా జాతీయ నర్సుల దినోత్సవం



**గండేపల్లి మే 06 (అఖండ భూమి న్యూస్):** మండల పిహెచ్ లో ఆశవర్క్ ర్ యూనియని జిల్లా అధ్యక్షురాలు నొక్కు భాగ్యవతి ఆధ్వర్యంలో జాతీయ నర్సులు దినోత్సవం జరిపించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ నరేష్ డాక్టర్ నరేష్ పాల్గొని నర్సులు నాగూర్ బి, ఎం గనిలక్ష్మి లకు సన్మానం చేసి స్వీట్ బాక్స్ అందించినారు అనంతరం మాట్లాడుతూ జాతీయనర్సుల దినోత్సవం ప్రతి సంవత్సరం మే 6న జరుపుకుంటారు. ఇది వైద్యరంగంలో నర్సుల కృషిని, సేవలను గుర్తించి, గౌరవించే రోజు. మే 6 నుండి 12 వరకు జరిగే జాతీయ నర్సుల వారోత్సవాలు ఈ రోజుతోనే ప్రారంభమవుతాయి. ఈ వారం ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి అయిన మే 12న ముగుస్తుంది.జాతీయ నర్సులు దినోత్సవం లక్ష్యం ఆరోగ్య సంరక్షణలో నర్సులు అందించే అమూల్యమైన సేవలను, త్యాగాలను గుర్తించడం.1974లో అమెరికా ప్రభుత్వం దీనిని అధికారికంగా గుర్తించింది. ఫ్లోరెన్స్ నైటింగేల్ గౌరవార్థం మే 6న దీనిని నిర్వహిస్తున్నారుఅని కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో నర్సులు ప్రాణాలకు తెగించి చేసిన సేవలను ఈ సమయంలో స్మరించుకుంటారు. ఆసుపత్రులు ఈ వారంలో వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి నర్సులను సన్మానిస్తారు.అంతర్జాతీయ నర్సుల దినోత్సవం మే 12న, ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని నర్సులు తీసుకొస్తున్నారని అన్నారు సమాజంలో నర్సుల పాత్రను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం మే 6వ తేదీన జాతీయ నర్సుల దినోత్సవాన్ని నిర్వహ... నర్సు జాబ్ కాదు నోబెల్ ప్రొఫెషన్.. వీళ్లు మదర్ థెరిసా అనునిత్యం రోగులను ఆరోగ్య వంతులుగా చేసేందుకు కృషి చేస్తుంటారు నర్సులు. వైద్యులు ఇచ్చిన సూచనలు, సలహాలను రోగులకు,రోడ్డు ప్రమాదాలకు గురైన బాధి తులను గుర్తించి వైద్య సేవలు అందిస్తారు జాతీయ నర్సుల వారం– మే 6 నుండి మే 12 వరకు. జాతీయ నర్సుల వారోత్సవాలు ప్రతి సంవత్సరం మే 6 నుండి మే 12 వరకు జరుపుకుంటారు. ఈ ఈవెంట్ ఆరోగ్య సంరక్షణ రంగంలో వెన్నెముక జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఏటా మే 6న జరుపుకుంటారు అని అన్నారు హెచ్ ఎస్ చల్లారావు హెల్త్ అసిస్టెంట్ వీరబాబు ప్రసాద్ యు డి సి రామకృష్ణ నాగార్జున శివ జ్యోతి రమణ శ్రీ ప్రసన్న కాంపౌండర్ దేవి తదితరులు పాల్గొన్నారు.

# కంగాల కామరాజు దొర క్రికెట్ టోర్నమెంట్‌కు ఘన ప్రారంభం

గంగవరం మండలంలో 62 జట్లతో క్రీడా సంబరం

**గంగవరం, మే 06 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలంలో నిర్వహిస్తున్న కంగాల కామరాజు దొర క్రికెట్ టోర్నమెంట్‌ను ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ చోళ్ల బొజ్జి రెడ్డి ఘనంగా ప్రారంభించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో సుమారు 62 జట్లు పాల్గొనడం విశేషం. మండలంలోని పలు గ్రామాల నుంచి క్రీడాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రారంభ మ్యాచ్‌లతో మైదానం సందడిగా మారింది. విజేతలకు నగదు బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతిగా రూ.30,000, రెండో బహుమతిగా రూ.20,000, మూడో బహుమతిగా రూ.10,000 అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మండల జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, బీజేపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీమతి ఈ. స్వప్నకుమారి, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, గంగవరం ఎస్ఐ, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రజా వినతులు స్వీకరణ**



అనంతరం రంపచోడవరం లోని ఎస్టీ కమిషన్ చైర్మన్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా మెలియపుట్టి మండలం చీపురుపల్లి గ్రామానికి చెందిన సవర భీమారావు తన కుటుంబానికి చెందిన 1.90 సెంట్ల భూమిపై పొజిషన్ సర్టిఫికేట్ మంజూరు చేయాలని కోరారు.



**మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్యే భేటీ**

మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి తన సోదరుని వివాహ ఆహ్వాన పత్రికను అందజేసేందుకు చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. క్రీడా ప్రోత్సాహంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంపై చొరవ చూపిన ఈ కార్యక్రమం స్థానికంగా విశేష స్పందన పొందింది

# ఫర్టీలైజర్ షాపుల దగ్గర డీలర్లు ధరల పట్టిక బోర్డు ఏర్పాటు చేయాలి.ఏపి.రై తు సంఘం డిమాండ్



**పత్తికొండ మే 06 (అఖండ భూమి న్యూస్):** ఫర్టిలైజర్ షాపుల దగ్గర డీలర్లు విత్తనా లు,ఎరువుల ధరల పట్టిక బోర్డులను ఏ ర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సం ఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.రాజా సాహెబ్,సీపీఐ పత్తికొండ మండల కార్య దర్శి యు.కారుమంచి,రైతు సంఘం ప త్తికొండ నియోజకవర్గం ప్రధాన కార్యద ర్శి బి.సురేంద్ర కుమార్ లు డిమాండ్ చే సారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయ కులు బుధవారం ఆర్డిఓ కార్యాలయం లో వినతిపత్రం సమర్పించారు.ఈ సం దర్భంగా డి.రాజాసాహెబ్,యు.కారు మంచి,బి. సురేంద్ర కుమార్ లు మా ట్లాడుతూ ఫర్టిలైజర్ షాపులలో విచ్చల విడిగా నకిలీ విత్తనాలు,ఎరువులు అధి క రేట్లకు విక్రయించుటను అరికట్టాలని కోరారు.ఫర్టిలైజర్ షాప్ ల ఎదుట డీల ర్లు ధరల పట్టికను ఏర్పాటు చేయుట ధ్వార కొంత మేరకు రైతులకు ఊరట కలుగుతుందన్నారు.రాష్ట్రంలోనే అ త్యంత వెనకబడిన ప్రాంతం అయిన క ర్నూలు జిల్లా ఖరీఫ్ సీజన్ జూన్ నుండి ప్రారంభమవుతుందని.ఇప్పటికే జిల్లాలో రైతులు వర్షాలు వస్తే వ్యవసాయ పను ల్లో నిమగ్నమై ముందస్తు వర్షాలు పడి తే పత్తితోపాటు వివిధరకాల విత్తనాలు, ఎరువులు పర్టిలైజర్ షాపులలో కొను గోలు చేయడానికి రైతులు బ్యాంకుల లో ప్రవేట్ వ్యక్తుల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకొని పెట్టుకుంటున్నార ని చెప్పారు.రైతుల అవసరాలను అలు సుగాచేసుకొని ఫర్టిలైజర్ షాప్ ల యజ మానులు నకిలీ విత్తనాలు,నకిలీ ఎరు వులు విచ్చలవిడిగా అధిక రేట్లకు రైతు లకు అంట కట్టడానికి సిద్ధమవుతున్నా రని తెలిపారు.నకిలీ విత్తనాలు,నకిలీ ఎ రువులు విక్రయాన్ని తక్షణమే అరికట్టా లని వారు కోరారు.ప్రభుత్వ రెవెన్యూ, వ్యవసాయ అధికారులు ఫర్టిలైర్ షాపు లలో జరుగుతున్న నాసిరకం విత్తనాలు నకిలీ ముందలను నివారించడానికి ఫ ర్టిలైజర్ మరియు సీడ్ విత్తనాల షాపుల ను తనిఖీలుచేసి ఎరువులు,విత్తనాలు ధరల పట్టికను బోర్డు ఫర్టిలైజర్ సిడ్స్ డీ లర్లు షాపుల ముందర పెట్టడం ద్వారా రైతులు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లు ఉన్నాయా లేదా అని రైతులు తెలుసు కునేదానికి అవకాశం ఉంటుందని లే కుంటే ఫర్టిలైర్ సీడ్ షాపుల డీలర్లు త మ ఇష్టానుసారంగా రైతులకు అంటగట్టి డీలర్లు దోచుకునే దానికి అవకాశం ఉం టుందని పేర్కొన్నారు.నకిలీ విత్తనాలు, ఎరువులుతో సాగు చేసి పంట రాకపో తే నష్టపోయిన రైతులు తీరా షాప్ డీల ర్లు దగ్గరకు వెళితే ఏమాత్రం బాధ్యత లే కుండా మాకు సంబంధం లేదని చెప్పేసి చేతులెత్తేస్తే రైతులక్షల్లో నష్టపోయి అ ప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే ప రిస్థితి దాపురిస్తుందని ఆందోళన వ్యక్తం చేసారు.వ్యాపారస్తులు మాత్రం లాభ చాటి వ్యాపారాన్ని చాటుగా లక్షల రూ పాయలు అర్జిస్తూ దర్జాగా బతుకుతూ రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ న్న వ్యాపారస్తులపై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేయాలని కోరారు.కావున పై అధికారులు తక్షణమే స్పందించి ఫర్టిలై జర్స్ మరియు సీడ్ షాపుల డీలర్లు పైన తనిఖీలు నిర్వహించి నకిలీ మందులు, నాసిరకం విత్తనాలను అధిక ధరలను అరికట్టి ధరల పట్టికను షాపుల ముంద ర ఏర్పాటు చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలోన ప త్తికొండ ఆర్డిఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఈరమ్మకు వినతి పత్రం ఇవ్వ డం జరిగినది ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జి.ఈశ్వరప్ప, చం ద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేరాల అరికట్టడంలో ప్రజా చైతన్యమే బలమైన ఆయుధం



**గోకవరం, మే 06: (అఖండ భూమి న్యూస్)** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల పరిధిలో నేరాల నియంత్రణకు ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత కీలకమని గోకవరం ఎస్సై వి.ఎన్.వి. పవన్ కుమార్ తెలిపారు. బుధవారం కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కార్మికులను కలిసి అవగాహన కల్పించారు.

**మహిళల భద్రతపై సూచనలు**

మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేకంగా మాట్లాడిన ఎస్సై, ఎలాంటి వేధింపులు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో మహిళలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

**సైబర్ మోసాలపై హెచ్చరికలు**

ఉపాధి హామీ కార్మికుల ఖాతాల్లో డబ్బులు జమయ్యే సమయంలో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. అపరిచితుల కాల్స్, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దన్నారు.

**పోక్సో చట్టంపై అవగాహన**

చిన్నారుల రక్షణ కోసం అమలులో ఉన్న పోక్సో చట్టం గురించి వివరించి, బాలలపై జరిగే అన్యాయాలను వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.

**ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ**

అనుమానాస్పద ఘటనలు, అనుమానితుల కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమవడమే కమ్యూనిటీ పోలీసింగ్ లక్ష్యమన్నారు.

# వన్ మంత్,వన్ విలేజ్ అనే కార్యక్రమం నేడు ప్రారంభం



**యర్రగొండపాలెం మే 06 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన్ మంత్,వన్ విలేజ్ అనే కార్యక్రమం నేడు మండలంలోని కొలుకుల గ్రామ రెవెన్యూలో ప్రారంభిస్తున్నట్లు మండల తహసీల్దార్ డి మంజునాథ్ రెడ్డి తెలిపారు.బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఒక నెలలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని ఆ గ్రామంలో ఒకే నెలలో 4 సార్లు ప్రతి గురువారం అధికారులు పర్యటించి,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాలికను రూపొందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఆ గ్రామాన్ని ఒకే నెలలో అధికారులు సందర్శించడంతో సమస్యల పరిష్కారానికి సులువైన మార్గం దొరుకుతుందని తెలిపారు.గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం




**యర్రగొండపాలెం మే 06 (అఖండ భూమి న్యూస్):** పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి మండలంలో టాపర్లగా నిలిచిన విద్యార్థులకు బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యంఈఓ పి ఆంజనేయులు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.దాత గోళ్ళ వెంకట సుబ్బారావు మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో మొత్తం 20 పాఠశాలలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఫైల్స్,గోల్డ్ మెడల్స్ అందజేసి సన్మానించారు.అలాగే విద్యార్థుల తల్లిదండ్రులను కూడా సత్కరించారు.ఈ సందర్భంగా యంఈఓలు ఆంజనేయులు,మల్లు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయాలు గ్రామానికి,మండలానికి గర్వకారణమని పేర్కొన్నారు.మంచి పాఠశాలలలో చదివే విద్యార్థులు కూడా ప్రతిభ చూపించి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను సాధించాలని,తల్లిదండ్రులు పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఇటువంటి సత్కార కార్యక్రమాలు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు.విశ్రాంత ఉపాధ్యాయుడు లక్ష్మీ నారాయణ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై పుస్తకాన్ని బహుకరించి,జీవితంలో విజయం సాధించేందుకు అవసరమైన మార్గదర్శకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాణి,శ్రీనివాస్,బాదరయ్య,కొల్లయప్ప,ఉపాధ్యాయులు రాజయ్య,దాదా బాషా,సలీం తదితరులు పాల్గొన్నారు.

## లంపకలోవలో ఉపాధి శ్రామికుల మధ్య ఘనంగా గొంతిన సురేష్ జన్మదిన వేడుకలు

పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు



**ప్రత్తిపాడు, మే 06 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామంలో లంపకలోవ సొసైటీ మాజీ చైర్మన్,తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతిన సురేష్ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఉపాధి హామీ పథకం శ్రామికుల మధ్య ఆయన అభిమానులు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రామికులకు స్వీట్లు,మజ్జిగ పంపిణీ చేసి సంతోషాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రామికులు సురేష్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఆయన సామాజిక సేవలను కొనియాడారు.గొంతిన సురేష్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని శ్రామికులతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.సోషల్ మీడియాలో మరియు వ్యక్తిగతంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రస్తుత సమాజ పరిస్థితులపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి : ఎస్సై. కందుల కృష్ణ తిరుపతిరావు



**చెరుకుపల్లి ,( సిహెచ్ రాంబాబు రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి మే 06 (అఖండ భూమి న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్క మహిళ ప్రస్తుత పరిస్థితులపై ,చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండడం ఎంతో ఉపయోగమని ఎస్ఐ కందుల కృష్ణ తిరుపతిరావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చెరుకుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండలంలోని మహిళా పోలీసులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఇతర శాఖల మహిళా ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర రావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో మహిళలకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలను ఎదుర్కోవడం, వాటిని నియంత్రించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన శక్తి యాప్ ప్రాముఖ్యతను వివరించారు. సైబర్ నేరాల పట్ల, ప్రస్తుత నూతన చట్టాల పట్ల, బాల్యవివాహాలు నిర్మూలన మత్తు పదార్థాలను అరికట్టడం వంటి అంశాలపై మహిళలకు విసిదీకరించి పలు సూచనలు చేశారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు, అసంఘటిత కార్యక్రమాలు చోటు చేసుకుంటే తక్షణమే తమ దృష్టికి తీసుకువస్తే చట్ట ప్రకారం అటువంటి వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు మహిళలకు తగిన భద్రత కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## విచ్చలవిడిగా మద్యం సీసాలు- పగిలిన సీసా పెంకులతో గాయపడుతున్న రైతులు, బాటసారులు




**చెరుకుపల్లి, మే 6, (సిహెచ్ రాంబాబు రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి : అఖండ భూమి న్యూస్ )** మండలంలోని పలు ప్రాంతాల్లో నిత్యం మందుబాబులు విచ్చలవిడిగా మద్యం సేవించి ఎక్కడపడితే అక్కడ పడవేస్తున్న కాళీ సీసాలతో రైతులు ,బాటసారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం సీసాలు కొనుగోలు చేసిన మందుబాబులు రోడ్ల వెంట, రైతుల పంట పొలాల్లో, డొంకల్లో ఎక్కడపడితే అక్కడ మద్యం సేవించి పడ వేస్తుండటం ముఖ్యంగా ఆ మద్యం మత్తులో ఖాళీ సీసాలను పగులుగొట్టి వెళ్లిపోతుండటం రైతులకు తీవ్ర తలనొప్పిగా మారింది. చెరుకుపల్లి , గుల్లపల్లి ,కావూరు కనగాల, రాంభట్ల వారి పాలెం గ్రామాల పరిధిలో పలుచోట్ల పంట పొలాలు, డొంకలు, రోడ్ల వెంట ఈ పరిస్థితి నిత్యం నెలకొంటూ ఉంది. మందుబాబులు పగలగొట్టిన సీసా పెంకులు రైతులు చేలోకి వెళ్ళినప్పుడు, బాటసారులు నడిచేటప్పుడు కాళ్ళకి గుచ్చుకొని గాయాలపాలైన సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. పోలీసు వారు నిఘా ఏర్పాటు చేసి నియంత్రించే చర్యలు చేపట్టినప్పటికీ మందుబాబుల ఆగడాలు ఆగటం లేదు. ప్రభుత్వం ఇటువంటి వ్యక్తులపై కఠినమైనటువంటి చర్యలు తీసుకునే విధంగా సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రైతులు, ప్రజలు, విజ్ఞానవంతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అసాధ్యం సుసాధ్యం: ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించిన జోగంపేట దివ్యాంగ విద్యార్థి

-పట్టుదలతో హిమాలయ శిఖరాగ్రాన జాతీయ జెండాను ఎగురవేసిన హరిశ్రీ, దుర్గాప్రసాద్

-గొలుగొండ ఎంఈవో మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థికి ఘన సన్మానం

**గొలుగొండ మే 06 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ. ఆత్మవిశ్వాసం ముందు వైకల్యం ఓడిపోతుందని నిరూపించాడు జోగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విభిన్న ప్రతిభ గల విద్యార్థి లెక్కల హరి శ్రీ దుర్గా ప్రసాద్. నేపాల్‌లోని 5364 మీటర్ల ఎత్తు గల ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించి స్వగ్రామానికి చేరుకున్న ఈ విద్యార్థిని గొలుగొండ మండల విద్యాశాఖాధికారి-2 జి. కృష్ణ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. నాగభూషణం మరియు ప్రత్యేక ఉపాధ్యాయులు తమ్మిల మాణిక్యం సమక్షంలో పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించి శుభాశీస్సులు అందజేశారు. ఈ సాహస యాత్రకు ముందు హరి శ్రీ దుర్గా ప్రసాద్ అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో జోనల్ స్థాయిలో, అనంతరం కడప




గండికోటలో రాష్ట్ర స్థాయిలో కఠిన శిక్షణ పొంది ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో లడఖ్‌లో -5 డిగ్రీల గడ్డకట్టే చలిలో శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ 21 మంది దివ్యాంగ విద్యార్థుల బృందాన్ని ప్రత్యేకం అభినందించి యాత్రకు సాగనంపారు. ప్రతి ఒక్కరి జీవితంలో సవాళ్లు ఉంటాయని, వాటిని అధిగమిస్తే ప్రపంచాన్ని జయించవచ్చన్న మంత్రి మాటలను స్ఫూర్తిగా తీసుకున్న దుర్గా ప్రసాద్, గత నెల 15న నేపాల్ యాత్రను ప్రారంభించి 15 రోజుల పాటు సాహసోపేతంగా ప్రయాణించి ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌పై ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష లోగోతో పాటు భారత జాతీయ జెండాను గర్వంగా ఎగురవేశారు. ఈ విజయం పట్ల జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావు నాయుడు, సమన్వయకర్త బి. రామకృష్ణ నాయుడు ఇతర అధికారులు హర్షం వ్యక్తం చేశారు. తన ఉపాధ్యాయులు, అధికారుల ప్రోత్సాహంతోనే ఈ లక్ష్యాన్ని చేరుకున్నానని విద్యార్థి కృతజ్ఞతలు తెలపగా, కృషి ఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. రామరాజు, అజిమత్, రమణి, సిఆర్పిలు రామకృష్ణ, సత్యనారాయణ మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొని హరి శ్రీ దుర్గా ప్రసాద్‌ను అభినందనలతో ముంచెత్తారు.

# చంద్రబాబు నీళ్ళు పారిస్తుంటే-జగన్ రక్తం పారిస్తున్నాడు

వెలిగొండ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది

20 గంటలు వెలిగొండ టన్నెల్స్ లో ఉండి పనులు పరిశీలన

టన్నెల్ లో టీబీఎం ను పరిశీలించిన మంత్రి నిమ్మల

కార్మికులు, అధికారులకు, ఏజెన్సీ సిబ్బందికి, భరోసా, ఉత్తేజాన్ని ఇవ్వడానికే టన్నెల్ లోకి వెళ్ళాను

-మంత్రి నిమ్మల రామానాయుడు





**యర్రగొండపాలెం మే 06 (అఖండ భూమి న్యూస్):** సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకుని ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పర్యవేక్షణ నిమిత్తం మంగళవారం మధ్యాహ్నం వచ్చిన ఆయన బుధవారం మధ్యాహ్నం వరకు ఇక్కడే ఉండి పోయారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలవరం తో సహా రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులు ప్రోగ్రెస్ గురించి వివరించారు. పనులు ఇంత సంక్లిష్టమైపోయి నరకయాతన చవి చూడటానికి ఐదేళ్ల జగన్ అరాచక పాలనే కారణమని ఆయన పేర్కొన్నారు. ఇందుకు వెలిగొండ పెద్ద ఉదాహరణ అని అన్నారు. 3000 కోట్ల రూపాయల పనులు మిగిలి ఉండగా జాతికి అంకితం చేసిన ద్రోహి జగన్ గా ఆయన పేర్కొన్నారు. అయినా ఆయనలో కించిత్తు మార్పు రాకపోగా, రఫా రఫా నరుకుతాం, రక్తం చిందిస్తాం, అంటూ బరితెగించి బాహాటంగానే చెబుతున్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే వారు కావాలా? రక్తాన్ని పారించే వాళ్ళు కావాలో ప్రజలు ఆలోచించాలని నిమ్మల ఆవేదన చెందారు. దాదాపు 20గంటలు వెలిగొండ టన్నెల్స్ లోనే ఉండి లైనింగ్, బెంచింగ్, పనులు పరిశీలించిన మంత్రి ఆ పనుల సంక్లిష్టతను, నాటి జగన్ ప్రభుత్వం నిర్వాకాన్ని చూసి చలించి పోయారు. ఈ నేపథ్యంలోనే వారందరితోపాటు మీడియాతో కూడా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మరోసారి చెప్పారు. వెలిగొండ పూర్తి చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే ధృఢ సంకల్పంతో చంద్రబాబు ఉన్నారని మంత్రి చెప్పారు. ఈ కారణంగానే వారం, వారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. తాను పగలు, రాత్రి, టన్నెల్స్ లోనే ఉండి, 5 గ్యాంట్రీల పనితీరును పరిశీలించానని చెప్పారు. మ్యాన్ పవర్, వెహికల్ మూమెంట్ కోఆర్డినేషన్, కార్మికులు, ఏజెన్సీ ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని వారికి సూచించినట్లు వివరించారు. క్లిష్టమైన టన్నెల్స్ లో రాత్రింబవళ్ళూ పనిచేస్తున్న కార్మికులు, అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు భరోసా కల్పించడానికి, ఉత్తేజాన్ని, విశ్వాశాన్ని పెంచడానికి టన్నెల్స్ లో గడిపానని అన్నారు. ప్రాజెక్టు అవశ్యకతను కార్మికులు, అధికారులకు తెలియజేయడానికే రాత్రి, పగలు టన్నెల్స్ లో ఉండి పనులను పరిశీలించానని చెప్పారు. టిబిఎం చిక్కుకున్న చోట 30 మీ నడిచి వెళ్ళే దారిలో 3చోట్ల కొండరాళ్ళు ఊడిపడ్డాయి. టన్నెల్-2లో 12వ కి.మీ దగ్గర 9.8మీ వ్యాసం, 175మీ పొడవు ఉన్న టిబిఎం మిషన్ టన్నెల్ లో చిక్కుకుపోయిందని వివరించారు. టన్నెల్ లో చిక్కుకున్న టిబిఎం మిషన్ తొలగింపు పై హైకోర్టులో స్టే ఉంటే గత వైసిపి ప్రభుత్వం స్టే తీసేయించే ప్రయత్నం చేయలేదని దుయ్యబట్టారు. చంద్రబాబు అడ్వకేట్ జనరల్ తో మాట్లాడి టిబిఎం తొలగింపు ఆవశ్యకతను వివరించి స్టే తొలగించేటట్లు చేశారన్నారు. టిబిఎం దగ్గరకు మామూలుగా వెళ్లలేమని జెసిబి మీద వెళ్లి పరిస్థితిని పరిశీలించామని మంత్రి చెప్పారు. కష్టపడి లైనింగ్, బెంచింగ్ పనులు పూర్తి చేస్తున్నామన్నారు. అలాగే త్వరలోనే నిర్వాసితులకు 900 కోట్లు అందిచబోతున్నట్లు ఆయన తెలియజేశారు. టన్నెల్స్ నుండి నీళ్ళు తరలించాలంటే టిబిఎం తొలగించాల్సిందేనని అందుకు టిబిఎం మాన్యుఫాక్చరింగ్ కంపెనీతో సంప్రదింపులు చేస్తున్నామని చెప్పారు. వీలైనంత త్వరగా టిబిఎం తొలగించేలా యాక్షన్ ప్లాన్ కోసం షెడ్యూల్ తయారు చేయాలని అధికారులను ఆదేశించి నట్లు ఆయన పేర్కొన్నారు. ఇన్ని సంక్లిష్టమైన పనులతో వెలిగొండ పూర్తవ్వకుండానే జాతికి అంకితం అంటూ మోసం,దగా చేసిన జగన్ అబద్దాలకు, అసత్యాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచాడన్నారు. 22 నెలల్లోనే రాష్ట్రంలో సాగు, తాగు నీరు అందిస్తూ చంద్రబాబు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. 3850 కోట్లతో హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి, 730 కి.మీ దూరంలోని కుప్పానికి నీరందించిన ఘనత తమదేనన్నారు. సీజన్ మొదలయ్యేలోగా అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలించేలా పోలవరం ఎడమ ప్రధాన కాలువలో క్లిష్టమైన పనులు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. 2027 పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి, గోదావరి జలాలు ఇటు ఉత్తరాంధ్ర, అటు రాయలసీమకు తరలిస్తా మన్నారు. ఉత్తరాంధ్రలో కీలకమైన 11 ప్రాజెక్టులను 2వేల కోట్లు ఖర్చు చేసి రానున్న రెండేళ్ళలో పూర్తి చేసేలా పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని 2047 నాటికి అగ్రగామిగా నిలపాలని చంద్రబాబు పని చేస్తుంటే, జగన్ అభివృద్ధికి ఆటంకం కల్గిస్తున్నాడని విమర్శించారు. అంతేకాక పొట్టేళ్లను నరుకుతూ ఆ రక్తాన్ని ఫ్లెక్సీలకు అభిషేకం చేస్తూ ప్రజల్లో భయానికి వాతావరణాన్ని సృష్టిస్తున్నాడని అన్నారు. అందువల్లే ప్రజలే ఆ పార్టీని గొడ్డలి పార్టీగా, గొడ్డలి గుర్తుగా పిలుస్తున్నారని రామానాయుడు అన్నారు. అందువల్ల ప్రజలు నీరు తీసుకొచ్చి సస్యశ్యామలం చేసే వాళ్ళు కావాలో, రక్తపాతం సృష్టించేవాళ్లు కావాలో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు జలవనురుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, సిఈ రమేష్, ఎస్ఈ అబుతాలేం, ఈఈ లు, ఏజెన్సీ ప్రతినిధులు మరియు ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# కొత్తమల్లంపేటలో వైభవంగా శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ, శ్రీరామమందిరం ప్రారంభత్సవం

-ముఖ్య అతిథిగా విచ్చేసి తొలి పూజలు నిర్వహించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు


-పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు

**గొలుగొండ మే 06 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కొత్తమల్లంపేట గ్రామం బుధవారం ఆధ్యాత్మిక శోభతో పులకించింది. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామ లక్ష్మణ స్వామి వార్ల శిలా విగ్రహ మరియు పసిడి కలశ ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా విచ్చేయగా, వేద పండితులు, గ్రామ పెద్దలు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న స్పీకర్, వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన తొలి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నసమారాధన, గ్రామ ఆడపడుచులకు చీరలు పసుపు కుంకుమ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సౌజన్యం కో-ఆపరేటివ్ అధ్యక్షులు చిటికెల సాంబమూర్తి మరియు ఆలయ కమిటీ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గణేష్

ఈ వేడుకకు మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్ కూడా హాజరై స్వామి వరిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల కోలాహలం నెలకొంది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గిరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు కొరుప్రోలు ఫణి శాంతారాం, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, జిల్లా మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత, మాజీ మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ జక్కు నాగమణి, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠానంతరం నిర్వహించిన అన్న సమారాధనలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామస్తులందరూ ఐకమత్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంతో కొత్తమల్లంపేటలో పండుగ వాతావరణం సంతరించుకుంది. గొలుగొండ మండలం నలుమూలల నుండి భక్తులు తరలిరావడంతో గ్రామం రామనామ స్మరణతో మారుమోగింది.





# రైతున్నలకు అండగా తాటిపర్తి చంద్రశేఖర్.

రైతులకు మద్దతుగా నిరసన ర్యాలీలు.

**యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ ) మే 06 (అఖండ భూమి న్యూస్):** ప్రకృతి వైపరీత్యాలవల్ల నష్టాల ఊభిలో కూరుకుపోతున్న రైతన్నలకు అండగా నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి పట్టణంలో నేడు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.అకాల వర్షాలు,గాలి వాన బీభత్సంతో నెలల తరబడి కష్టపడి పెంచిన బొప్పాయి తోటలు క్షణాల్లో నేలమట్టమై రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిన రైతన్నల బాధను తన బాధగా తీసుకుని వారి పక్షాన అండగా నిలిచారు నియోజకవర్గ శాసన సభ్యులు తాటిపర్తి.ఇందులో భాగంగా నేడు ర్యాలీగా సాగుతూ రైతుల పొలాలను సందర్శించారు.నష్టపోయిన ప్రతి రైతును ప్రత్యక్షంగా పరామర్శిస్తూ,పంట నష్టాన్ని అంచనా వేసి ిు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇప్పుడు రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు.నష్టపోయిన రైతులకు తక్షణ నష్టం పరిహారం,పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ఎప్పుడూ కలెక్షన్లలోనే మునిగిపోయే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైఖరిపై మండిపడుతూ సమాజానికి వెన్నుముక అయిన రైతు ఆదుకోలేని నాయకత్వం ఎన్నోరోజులు కొనసాగదని అని తీవ్రంగా విమర్శించారు.ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేసారు.

# శ్రీశైలం దేవస్థానం శ్రీ స్వామి అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తుల సదుపాయాలపై సమీక్ష





**శ్రీశైలం మే 06 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానంలోని ప్రతీ ఉద్యోగి కూడా భక్తుల సౌకర్యాల కల్పననే ప్రధానలక్ష్యంగా విధులు నిర్వర్తించాలని కార్యనిర్వహణాధికారి .యం శ్రీనివాసరావు అన్నారు. ఎప్పటికప్పుడు సౌకర్యాలను మెరుగుపరుస్తుండాలన్నారు. పరిపాలనాభవనంలోని సమావేశమందిరములో భక్తులకు దేవస్థానం కల్పిస్తున్న సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, అన్నిశాఖల అధికారులు, అన్ని విభాగాల పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది, అన్నప్రసాదవితరణ మరియు ఆలయంలో విధులు నిర్వర్తిస్తున్న వంటస్వాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ దర్శనం ఏర్పాట్లు, మంచినీటి సదుపాయం, అన్నప్రసాదవితరణ, ఉచిత ప్రసాదవితరణ, శౌచాలయాల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణలాంటి మౌలిక వసతులపై భక్తుల నుంచి 90శాతం సానుకూలత స్పందన ఉండాలన్నారు. అందుకనుగుణంగానే ఉద్యోగులందరు విధులు నిర్వర్తించాలన్నారు. ఇప్పటికే రాష్ట్రదేవదాయశాఖ ఆధ్వర్యంలోని రాష్ట్ర దేవాలయాల పాలనా సంస్థ స్టేట్ ఇన్స్టిట్యూటు ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ వంటస్వాములకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. తదనుగుణంగా వంటస్వాములు అన్నప్రసాదాలను, ఆలయంలోని ప్రసాదాలను తయారు చేయాలన్నారు. ముఖ్యంగా వంటకాల ప్రామాణీకరణపట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఒక వంటకాన్ని ప్రతీసారి ఒకేరుచి, నాణ్యత మరియు పరిమాణంతో తయారు చేయడానికి అనుసరించే విధానాన్ని వంటకాల ప్రామాణీకరణగా పేర్కొంటారన్నారు. అదేవిధంగా వంటకాల తయారీలో ప్రామాణీక నిర్వహణవిధానం స్ఫో స్టాండర్డ్, ఒపీనియన్డ ప్రొసీడ్యర్ ఉండాలిన్నారు. కాగా అన్నప్రసాదవితరణలో ప్రతీరోజు కూడా తాజా కూరగాయలను మాత్రమే వాడాలన్నారు. కూరగాయలను కూడా తగు విధంగా తరగాలన్నారు. సంబంధిత అధికారులు కూడా కూరగాయలను తరగడాన్ని జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ముఖ్యంగా వంటశాలలో శుచీశుభ్రత నిర్వహణపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా అన్నప్రసాదవితరణలో భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. వడ్డన సమయంలో ఆత్మీయంగా ఆయా వంటకాలను వడ్డిస్తుండాలన్నారు. ప్రతీహాలులో కూడా అన్నప్రసాదాల వడ్డన సజావుగా జరిగేటట్లు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. ప్రతీ హాలును కూడా సిబ్బంది ప్రత్యేకంగా నిరంతరం పర్వీక్షిస్తుండాలని శ్రీశైలం దేవస్థానం ఈవో,యం శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు


# కళారాధన సేవలు ప్రశంసనీయం: మంత్రి ఫరూక్



**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు**
**నంద్యాల మే 06 (అఖండ భూమి న్యూస్):** "కళా సాధన" లలిత కళల వేసవి శిక్షణ శిబిరం కరపత్రాలు ఆవిష్కరించిన మంత్రి ఫరూక్ 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా నిర్వహిస్తున్న కార్యక్రమం: కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు 300 మంది పైగా విద్యార్థులకు నెల రోజులు లలిత కళల ఉచిత శిక్షణ శిబిరం: కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ డాక్టర్ రవి కృష్ణ కళా సేవలను అభినందించి శాలువతో సత్కరించిన మంత్రి ఫరూక్ కళారాధన సాంస్కృతిక సంస్థ ప్రతిఏటా మే నెలలో కళా సాధన పేరిట నిర్వహించే ఉచిత లలిత కళల శిక్షణ శిబిరం కరపత్రాలు, పోస్టర్స్ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ నిర్వహణలో జరిగింది ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కళారాధన సాంస్కృతిక సంస్థ గత 25 సంవత్సరాలుగా విద్యార్థులకు వేసవిలో ఉచితంగా లలిత కళలలో శిక్షణ ఇవ్వడమే కాకుండా వారితో ప్రదర్శనలు ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నారని, ఆగస్టులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని వేలాది విద్యార్థులకు అనేక అంశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి వారిలో ఉన్న సృజనాత్మక శక్తుల్ని గుర్తిస్తున్నారని, అనేక పద్య, సాంఘిక, బాలల నాటకాలు తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వ నంది ఉత్సవాలలో, రాష్ట్రవ్యాప్తంగా పరిషత్తులలో ప్రదర్శించి వందలాది బహుమతులు తీసుకువచ్చి నంద్యాల కళా వైభవాన్ని రాష్ట్ర, దేశవ్యాప్తంగా తీసుకువెళ్లారని ప్రశంసించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నెలరోజుల ఉచిత శిక్షణ తర్వాత జూన్ రెండవ తేదీ ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్లో శిక్షణ పొందిన వారి చేత ప్రదర్శనలు ఏర్పాటు చేసి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ డాక్టర్ రవి కృష్ణ కళా రంగానికి చేస్తున్న సేవలను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహమ్మద్ రఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి,ఐఎంఏ మహిళ విభాగం వైద్యులు డాక్టర్ మాధవి, డాక్టర్ వసుధ ,డాక్టర్ నర్మద,డాక్టర్ శైలజ, డాక్టర్ లలిత, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శులు అన్నెం శ్రీనివాసరెడ్డి, రంగనాథ్, సాహితీ విభాగం కార్యదర్శి డాక్టర్ నీలం వెంకటేశ్వర్లు, శిక్షణ శిబిరం కోచ్ లు శివకుమార్, నాగేంద్ర, మజీద్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ సిబ్బంది నిర్వాకం... రైతు పాలిట నష్టం

న్యాయ పోరాటానికి దిగుతామంటున్న పామాయిల్ తోట రైతు కుటుంబం






**కొయ్యూరు అల్లూరు జిల్లా మే 06 (అఖండ భూమి న్యూస్):** ముందస్తు సమాచారం , అందివ్వకుండా కొయ్యూరు విద్యుత్ శాఖ సిబ్బంది తీసుకున్న ఏకపక్ష నిర్ణయం తమకు తీవ్ర నష్టం కలిగిస్తుందని పామాయిల్ తోట రైతు బొంతు సుబ్రహ్మణ్యేశ్వర రావు కుటుంబం వాపోతోంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కాకరపాడు విద్యుత్ సబ్ స్టేషన్కు పొరుగున గల రాజవొమ్మంగి మండలం నుండి విద్యుత్ సరఫరా అవుతుంది. అయితే విద్యుత్తు లైన్లకు అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ సిబ్బంది నిర్వహించే జంగిల్ క్లియరెన్స్ లో భాగంగా రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామానికి చెందిన బొంతు సుబ్రహ్మణ్యేశ్వరరావు కు చెందిన పామాయిల్ తోటలోని సుమారు 22 మొక్కల మట్టలను పరిమితికి మించి మొవ్వల వరకు ఎటువంటి సమాచారం లేకుండా కాకరపాడు విద్యుత్ శాఖ సిబ్బంది నరికేసారని, తాము వారిస్తున్నా వినలేదని యజమాని రైతు భార్య లక్ష్మీ వాపోయారు. దీనివలన పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయి, ఏడాదికి సుమారు రూ.రెండు లక్షల వరకు నష్టం వాటిల్లుతుందని వాపోయారు. ముందే హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా తాము 78 పామాయిల్ చెట్లను కోల్పోయామని, ఇప్పుడు విద్యుత్ శాఖ సిబ్బంది నిర్వాకం వలన మరొక 22 చెట్లను కోల్పోవలసి వస్తుందని ఆమె కన్నీరుమున్నీరు అవుతున్నారు. తమకు నష్టపరిహారం ఇచ్చేవరకు న్యాయ పోరాటాన్ని ఆపేది లేదని, తాము పోలవరం జిల్లా కలెక్టర్ ను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించనున్నట్టు ఆమె తెలిపారు.

## స్వర్ణ గ్రామమైన శ్రీ రుక్మిణి పురం లో గ్రామసభ. తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు



**మాచవరం మే 06 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో స్వర్ణ గ్రామమైన శ్రీ రుక్మిణి పురం గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు మాచవరం మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు బుధవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ గ్రామ సభ ప్రారంభమవుతుందన్నారు రైతులు తమ భూములకు సంబంధించిన అన్ని రకాల సమస్యలను ఈ గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చు అన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో మిగిలి ఉన్నటువంటి సమస్యలను కూడా పరిష్కరించేందుకు పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికాసుక్ల ఆదేశాల మేరకు ఈ గ్రామ సభ నిర్వహిస్తున్నామన్నారు .వన్ మంత్ ,వన్ విలేజ్, ఫోర్ విజిట్స్ అనే కార్యక్రమాల్లో భాగంగా గ్రామసభల్లో వచ్చే ప్రతి ఒక్క అర్జీని పరిశీలించి సరైన ధ్రువపత్రాలు ఉన్న వారికి అర్హత పత్రాలు అందజేస్తామన్నారు ఈ గ్రామ సభలకు విఆర్వోలు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రెవిన్యూ సిబ్బంది పాల్గొనాలని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు సూచించారు

## మాచవరంలో ప్రారంభమైన సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ప్రతిష్ట మహోత్సవ వేడుకలు



**మాచవరం మే 06 (అఖండ భూమి న్యూస్):** మాచవరంలోని కిరాణా మర్చంట్స్ బజారులో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 8వ తేదీన దేవస్థానంలోని జీవ ధ్వజస్తంభం మరియు ప్రసన్నాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి ముందుగా సీతారామ లక్ష్మణులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో అగ్ని ప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించారు వేదమంత్రాల నడుమ నేల తాళాలతో తోరణపాకులు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు 8వ తేదీ ఉదయం 9:30 నిమిషాలకు ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గోలి రంగారావు తెలిపారు అనంతరం అదే రోజు మహా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామన్నారు ఆలయ పూజారులు కారం పూడి కృష్ణ కాంతాచార్యులు, దిట్టకవి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పెద్దలు యూత్ కుర్రవాళ్ళు పాల్గొన్నారు

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం మే 06 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగా నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## బ్రేకులు ఫెయిలై జీపు బోల్తా... పలువురికి గాయాలు



**జి.మాడుగుల మే 06 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలం, జాతీయ రహదారి 516-ఈ వంజరి ఘాట్ మార్గంలో ములక్కాయపుట్టు గ్రామ సమీపంలో బ్రేకులు ఫెయిల్ అయి అదుపుతప్పి బోల్తా పడింది ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. జి.మాడుగుల నుంచి ప్రయాణికులతో తాజంగి వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఘాట్ మార్గంలో బ్రేకులు ఫెయిల్ కావడంతో వాహనాన్ని అదుపుచేసేందుకు డ్రైవర్ ప్రయత్నించాడు. అప్పటికి వాహనం ఆగకపోవడంతో పక్కనున్న మట్టి రోడ్ వైపు వాహనాన్ని మళ్ళించాడు. ఆ సమయంలో ఎదురుగా ఉన్న బండరాయిని ఢీకొని అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో జి.మాడుగుల మండలం బూసిపల్లి గ్రామానికి చెందిన జి.చంద్రమ్మ, సోలభం సచివాలయం-2 ఏ.ఎన్.ఎం ఈశ్వరమ్మ, జి.మాడుగుల చెందిన ఈశ్వరి, ములక్కాయపుట్టు గ్రామానికి చెందిన కిలో వినోద్ కుమార్, లాజర్, పెదకిల్తరి గ్రామానికి చెందిన కృష్ణవేణి, చింతల.దేవి, పెదబయలు మండలం కిండళం గ్రామానికి చెందిన కుముదు నాయుడు, అరకువేలి మండలం మాలివలస గ్రామానికి చెందిన కొర్ర చొంబాల, వంతల భూమిక, కిలో దొంబాయి, వంతల భాగ్యలక్ష్మిలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్సులో చింతపల్లి మండలం తాజంగి ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన : నల్లగొండ జిల్లా డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాష్ నేత...



**ప్రతినిధి కురుపాటి గణేష్ దేవరకొండ న్యూస్ మే 06 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గ ఓ మండలం గుడిపల్లి గ్రామం లో సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో జరిగిన కొమ్మళ్ళ సత్యనారాయణ కుమార్తె నూతన పట్టు వస్త్రలంకరణకి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (డిసిసి) పున్న కైలాష్ నేత..ఈ కార్యక్రమంలో వారితోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఉచిత కంటి ఆపరేషన్లకు విశేషస్పందన



**పత్తికొండ మే 06 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పూర్వ విద్యార్థులు మరియు యువ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరంలో విజయవంతంగా కంటి ఆపరేషన్లు జరిగాయని,ఈ కంటి ఆపరేషన్లకు విశేష స్పం దన వచ్చిందని ఆసుపత్రి కోఆర్డినేటర్ అరులు తెలిపారు.బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఉ చిత కంటి వైద్య శిబిరం యందు వైద్య పరీక్షల అనంతరం ఆపరేషన్లు చేయిం చుకున్న వారికి సలహాలు,సూచనలు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బెంగళూరు చిట్టెం హను మాన్ ప్రసాద్, చెన్నై శంకర నేత్రాలయ ఆసుపత్రి సహకారంతో అత్యాధునిక ప రికరాలతో వారం రోజుల నుండి కంటి వైద్య పరీక్షలు మరియు మూడు రోజు ల నుండి కంటి ఆపరేషన్లు నిర్వహిస్తు న్నామని,ప్రతి ఒక్కరు ఉచిత కంటి వై ద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు.అనంతరం రిటైర్డ్ ప్రొఫె సర్ తుమ్మంద్రా వెంకటేశ్వర్లు కుటుం బం మరియు ఐఆర్ఎస్ అసిస్టెంట్ క మిషనర్ సురేష్ కుమార్ వారి కుటుం బం ఆధ్వర్యంలో కంటి ఆసుపత్రికి వచ్చి న ప్రజలకు అన్నదానం,యువ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చే శారు.ఉచిత కంటి వైద్య శిబిరంలో ఉద యం21మందికి ఆపరేషన్ లు మరియు దాదాపు 95 మందికి వైద్య పరీక్షలు చే శామని శంకర నేత్రాలయ ఆసుపత్రి కో ఆర్డినేటర్స్ అరులు తెలిపారు.ఈ కార్య క్రమంలో కర్నూలు వాటర్ రిసోర్స్ డిపా ర్ట్మెంట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణా నాయక్,పూర్వ విద్యార్థులు వీరే శప్ప,సాయిబాబా,భాస్కర్ యువ స్పం దన సొసైటీ అధ్యక్ష,ఉపాధ్యక్షులు సు రేంద్ర,లక్ష్మన్న,సెక్రటరీ నాగరాజు, సభ్యు లు మధు,రమేష్,గిరి,రాజేశ్వరి,వాలం టీర్లు,ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొ న్నారు.

## తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

క్వింటా మొక్కజొన్నను మద్దతు ధరల ప్రకారం రూ. 2,400లకు కొనుగోలు చేయాలి




**యర్రగొండపాలెం మే 06 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బాణాల రామయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రబీ సీజన్లో సుమారు 13 జిల్లాలో 12.50 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారు. మార్చి చివరి నుండే మొక్కజొన్న పంట మార్కెట్ కు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం క్వింటా మొక్కజొన్నకు రూ.2,400లు మద్దతు ధర ప్రకటించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్న పంటను కొనుగోలు చేసే విషయంలో ముందుకు రాకపోవడంతో వ్యాపారస్తులు సిండికేట్ గా మారి క్వింటా మొక్కజొన్నను రూ.1,700లోపు కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల క్వింటాకు రూ.700 చొప్పున ఎకరానికి రూ.21 వేల నష్టం వస్తున్నదన్నారు. మొక్కజొన్న పండించిన రైతాంగంలో చిన్న, సన్నకారు, కౌలురైతులే గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, దుక్కి, కోత, నూర్పిడి, ట్రాక్టర్ల అద్దెలు విపరీతంగా పెరిగాయి. కొన్ని ప్రాంతాల్లో కౌలురెట్లు కూడా పెరిగాయి. మార్కెట్లో లభిస్తున్న ధర చూస్తే కనీసం సాగు ఖర్చులు వస్తాయని గ్యారెంటీ కూడా కనిపించటం లేదన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తూ మొక్కజొన్న రైతులు మార్కెట్లో అమ్ముకున్న ధరకు, మద్దతు ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చెల్లించటానికి కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని పేర్కొన్నారు. కానీ ఇంతవరకు ఆటు కేంద్ర ప్రభుత్వం గానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ మొక్కజొన్న కొనుగోలు చేయటానికి ఎటువంటి నిర్ణయం జరగలేదన్నారు. వ్యత్యాసం ధర చెల్లించడానికి కూడా ఎటువంటి చర్యలు చేపట్లేదు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్నను మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతు సంఘం నాయకులు మొగిలి వెంకటేశ్వర్లు, యోగయ్య తదితరులు ఉన్నారు.

## ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులే విచారణాధికారులుగా హాజరు

ఇదేమి విడ్డూరమంటూ విచారణ తిరస్కరించిన పిర్యాదుదారులు



**శంఖవరం, మే 06 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల మండల కేంద్రం శంఖవరంలో మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులతో సిసి డ్రైనేజీల నిర్మాణం చేపట్టారు. వీటిలో నాణ్యత ప్రమాణాలు, సాంకేతికత లోపించాయని, వీటికి కారణంగా కత్తిపూడి సబ్ డివిజన్ ఆర్ డబ్ల్యుఎస్ డిఇ, ఏఇ లపైన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పిజిఆర్ఎస్ లో ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఇ కాకినాడకు సామాజిక కార్యకర్త మేకల కృష్ణ, స్థానికుడు బొమ్మిడి చిట్టిబాబు గడిచిన నెల 6న పిర్యాదు చేసారు. సుమారు నెల రోజుల తర్వాత పిర్యాధు చేసిన పిర్యాదుదారులకు సాయంత్రం 4 గంటలకు శంఖవరం మండల పరిషత్ కు హాజరు కావాలని, విచారణాధికారులు వస్తున్నట్లు సమాచారం అందించారు. దీనితో విచారణకు హాజరైన పిర్యాదు దారులు హాజరైన విచారణాధికారులను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. తాము ఆరోపణలు చేసిన అధికారులనే విచారణాధికారులుగా రావడమేమిటని, ఆర్ డబ్ల్యుఎస్ శాఖలో ఈ వింత పోకడ ఏమిటని, ఈ విడ్డూరం చూస్తుంటే ఆర్ డబ్ల్యుఎస్ శాఖ అవినీతికి అండగా నిలుస్తున్నట్లు కనబడుతుందని కృష్ణ ఆరోపించారు. ఈ వింత ధోరణిని చూసి విస్తుబోయిన పిర్యాదు దారులు విచారణను తిరస్కరించారు. దీనిపై రాష్ట్రస్థాయి అధికారులకు పిర్యాదు చేస్తామని కృష్ణ, చిట్టిబాబు పేర్కొన్నారు.

## జైతున్ భీ మృతి బాధాకరం. మాజీ ఎమ్మెల్యే కాసు



**మాచవరం మే 06 (అఖండ భూమి న్యూస్):** మాచవరం సీనియర్ వైసీపీ నాయకులు చింతపల్లి సైదా మాతృమూర్తి జైతున్ బి అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి సైదా నివాసానికి చేరుకొని జై తూన్ బి భౌతికకాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు అంబటి కోటయ్య ముస్లింమైనార్టీ నాయకులు వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## నియోజకవర్గంలో పలు కుటుంబాలకు ముద్రగడ గిరిబాబు పరామర్శ



**ప్రత్తిపాడు మే 06 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలో పలు కుటుంబాలకు ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు బుధవారం పరామర్శించారు. ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామానికి చెందిన పోతురాజు సత్తిబాబు ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు బుధవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన తీవ్ర ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. శంఖవరం మండలం గొంది కొత్తపల్లి గ్రామానికి చెందిన పారేపల్లి నాగరాజు ఇటీవల కాలంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు, నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి తన తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు ఈగల రాజబాబు ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు వారి నివాసానికి వెళ్లి రాజబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేయడమే కాకుండా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రత్తిపాడు మండలం దారపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ముర్ల రాజబాబు గత కొంతకాలంగా లివర్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్నారు.విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు, రాజబాబును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రత్తిపాడు మండలం వైసిపి అధ్యక్షుడు రామిశెట్టి నాని, వైసీపీ నాయకులు గొల్లపల్లి దొరబాబు, ఉమ్మడి బుజ్జి, బొడ్డు,చిన్న,రామిశెట్టి బుచ్చియ్య, ఈగల అప్పారావు, ఈగల రవి, గంగా వెంకట సతీష్, బర్ల శ్రీను, ఆయా గ్రామాల వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : నల్లగొండ డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాష్ నేత...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ చౌటుప్పల్ మండలం మే 06 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామం లో జరిగిన ఎస్.వి.ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఎర్రబోతు శ్రీనివాస్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (డిసిసి) పున్న కైలాష్ నేత, ఈ కార్యక్రమంలో వారితోపాటు పలువురు నాయకులు, ప్రముఖులు కూడా పాల్గొనడం జరిగింది...

## ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల తీరుతుంది...!

ముున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎన్నో కుటుంబాలకు సంతోషాన్నిస్తుంది



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మున్సిపాలిటీ మే 06 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని లకినేనిగూడెం 3వ వార్డుకు చెందిన పాశం యాదిరెడ్డి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమము చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల సొంత ఇంటికాలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎన్నో కుటుంబాలకు సంతోషాన్ని అందిస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం పేదలకు ఒక వరం లాంటిదని తెలిపారు..ఈ సందర్భంగా పాశం యాదగిరి రెడ్డి దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు,ఇట్టి గృహ ప్రవేశ కార్యక్రమముకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, కోడి సుష్మవెంకన్న, కటకం రమేష్ కో-ఆప్షన్ సభ్యులు గౌరవ కల్లెట్ల చంద్రకళమారయ్య, షేక్ ఖలీల్, మొగుదాల సత్తమ్మవెంకన్న, షేక్ సలీమా షరీఫ్ గార్లు, వార్డ్ ఆఫీసర్స్ జి. శ్రీరాములు, బి. సాయిరాం మరియు బిల్ కలెక్టర్ జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ డిపో మేనేజర్ రమణ కు వినతిపత్రం అందజేత...!

ఆర్టీసీ బస్సులన్నీ వాటర్ ట్యాంక్ సెంటర్ కు రావాలి



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మున్సిపాలిటీమే 06 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని ఆర్టీసీ బస్టాండుకు ప్రతిరోజు అనేక బస్సులు తిరుగుతుంటాయని, అందులో కొన్ని బస్సులు నల్గొండ నుండి చండూరుకు వచ్చే లోకల్ బస్సులు చండూరు బస్టాండ్ లోనే ప్రయాణికులను దింపుతున్నాయని, చండూరు బస్టాండ్ టౌన్ కు దూరంగా ఉంటుందని, కావున ప్రయాణికులకు ఇబ్బంది అవుతుందని, లోకల్ బస్సులన్నీ చండూరు వాటర్ ట్యాంక్ దగ్గరికి వచ్చి దింపాలని మరియు ఉదయం నల్లగొండకు వెళ్లే బస్సులు వాటర్ ట్యాంక్ దగ్గరకు వచ్చి ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్లాలని నల్గొండ డిపో మేనేజర్ రమణకు చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు వినతిపత్రం ఇవ్వగా వెంటనే స్పందించిన నల్లగొండ డిపో మేనేజర్ రమణ రెండు రోజుల్లోనే మీ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారని అన్నారు..మున్సిపల్ చైర్మన్ వెంట కౌన్సిలర్లు కటకం రమేష్, బుషిపాక వాసు, కో ఆప్షన్ మెంబర్ కల్లెట్ల చంద్రకళ మారయ్య, గజ్జల కృష్ణారెడ్డి, బోడ.విజయ్ తదితరులు ఉన్నారు...

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన సర్పంచ్ ఐరేణి నర్సయ్య



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 6 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండలోని గుండ్ల చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్ ఐరేణి నర్సయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 6 గంటల లోపు పనులకు చేరుకొని తిరిగి 10 గంటల వరకు పనులు ముగించుకొని వెళ్లాలని సూచించారు. ఉపాధి హామీ పనులు చేసే చోట నీటి సౌకర్యం టెంటును అందుబాటులో ఉంచుతున్నారా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనుల వద్ద ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కూలీలందరికీ టోపీలను అందజేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఫైర్ స్టేషన్ నిర్మాణానికి స్థలం పరిశీలన

-సర్పంచ్ ఐరేని నర్సయ్య .



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 6 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని బుధవారం పరిశీలించినట్లు సర్పంచ్ ఐరేని నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దోమకొండ గ్రామ సభలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారి దృష్టికి ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని కోరడంతో స్పందించిన షబ్బీర్ అలీ మంజూరుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పట్టి ఫైర్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించి జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి తో కలసి రైతు వేదిక వద్ద మరియు సబ్ స్టేషన్ వెనకాల గల గ్రామపంచాయతీ స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. అధికారులు స్థలాన్ని పరిశీలించి నివేదిక అందజేస్తే గ్రామపంచాయతీ నుండి తీర్మానం ఇస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబీర్ అలీ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ ,అనంతరెడ్డి ,సీతారాం మధు ,శ్రీనివాస్ ,మల్లేశం, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులను మరోసారి దగ చేయడానికి జాతీయ కార్మిక సంఘాల కుట్ర





**బెల్లంపల్లి మే06(అఖండ భూమి న్యూస్):**సింగరేణి కార్మికుల ఓట్లతో గెలుపొందిన ఏఐటీయూసీ గుర్తింపు సంఘం అలాగే ప్రాతినిధ్య సంఘం సింగరేణిలో రాజ్యమేలుతున్నదని, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...గుర్తింపు సంఘాలు సింగరేణిలో గెలిచినప్పటి నుండి ఇప్పటివరకు వీరు సాధించిందేమీ లేదన్నారు.తిరిగి సింగరేణి ఎన్నికలు ప్రక్రియ సమీపంలో ఉన్నది,కనుక మరోసారి కార్మిక వర్గాన్ని దగా చేయడానికి దగ చేసి గెలవాలని వీరి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.గత కాలంలో టిజిబికెఎస్ ఏమి సాధించిందని కార్మిక వర్గం, నిలదీస్తున్నదన్నారు.సింగరేణిలో జరుగుతున్న పరిణామాలకు గుర్తింపు సంఘం ప్రాతినిధ్య సంఘం,జాతీయ కార్మిక సంఘాలు కారణం కావా,వీరికి తెలియకుండా జేబీసీసీఐలో ఒప్పందాలు కుదిరించుకున్నారా,వీరి మోసాలను కార్మిక వర్గం పసిగడుతూనే ఉన్నది. ప్రస్తుతం కొత్తగా సి అండ్ ఎండి. కారుణ్య నియామకాలు ద్వారా ఉద్యోగాలు కల్పిస్తాం కానీ వారు అవుట్సోర్సింగ్ కార్మికులుగా ఉంటారని వేతనాలు కూడా అదే పద్ధతిలో చెల్లిస్తామని అనడం సిగ్గుచేటన్నారు.ఈ అంగీకారాన్ని వ్యతిరేకించల్సిన జాతీయ కార్మిక సంఘాల మౌనం ఏంటో తెలియాలన్నారు.నిజంగా వీరికి కార్మికుల సమస్యలపై లేక కారుణ్య నియామకాలపై చిత్తశుద్ధి ఉంటే సింగరేణి మేనేజ్మెంట్ తో తొత్తుగా మారకుండా కార్మిక వర్గంవైపున పోరాడాల్సిన బాధ్యత ఉందన్నారు. దీనిని విస్మరించి వారి వారి ఎత్తుగడలు ప్రదర్శిస్తున్నారు.కార్మిక వర్గాన్ని మరోసారి దగచేయడానికి కోరుకుంటున్నారనేది వాస్తవం.కాబట్టి కార్మిక వర్గం వీరు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిలదీయవలసిన అవసరం హాసన్నమైనదన్నారు.విప్లవ కార్మిక సంఘాలుగా మేము కార్మికులను కోరుకునేది ఒకటే,గత రెండు సంవత్సరాలుగా గెలిచిన కార్మిక సంఘాలు ఏమి చేశారో నిలదీయండి వారి నిజస్వరూపం బయట పడుతుందన్నారు.అలాగే సింగరేణిలో కొత్త పద్ధతి ఏంటంటే గోల్డెన్ షేక్ హ్యాండ్ విఆర్ఎస్ తదితర పథకాల పేరుతో కార్మికులను భ్రమలకు గురి చేస్తున్నారన్నారు.వన్ టైం సెటిల్మెంట్ తో అనే పద్ధతిని సింగరేణిలో అమలు చేయబోతున్నదన్నారు.వీటిని వ్యతిరేకించవలసిన జాతీయ కార్మిక సంఘాలు నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తున్నాయి.అంటే కార్మికులపై వీరికి ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు.ఇప్పటికైనా కార్మిక వర్గం వైపున జాతీయ కార్మిక సంఘాలు సింగరేణిలో గెలుపు పొందిన సంఘాలకు చిత్తశుద్ధి ఉంటే సింగరేణిలో అమలు చేస్తున్న కొత్త పద్ధతిని వ్యతిరేకించాలి. అంతేకానీ సింగరేణి మేనేజ్మెంట్ తో లాలూచీపడి వారి భ్రమలకు తల ఊపి బయటికి వచ్చి పోరాటపోజులు కుట్టడం కాదు.దేశంలో జరుగుతున్న ప్రైవేటీకరణ,కాంట్రాక్ట్ కి కరణ, అడ్డుకోవడంలో జాతీయ కార్మిక సంఘాలు పూర్తిగా విఫలం అయ్యాయి, పైగా ప్రైవేటీకరణ,కాంట్రాక్టు కరణ పాట్ల సింగరేణి పరిరక్షణ పాట్ల వీరికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో కార్మిక వర్గం అర్థం చేసుకోవచ్చున్నారు.కార్మిక సంఘాలు సమ్మెలు చేయిస్తే ఒప్పందాలు చేసుకున్న చరిత్ర జాతీయ సంఘాల నేతలు ముఖ్యంగా ఏఐటియుసి నేతలు మార్చినట్టు ఉన్నారు.సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలం పాటలను వ్యతిరేకిస్తూ చిన్న సంఘాలు ఆందోళన కార్యక్రమాలు చేస్తుండగా సిఅండ్ఎండి సింగరేణి భవన్ కు చేరిన ఈ నాయకులు సింగరేణి భవిష్యత్తు,కొత్త గనులు పాత గనులు మూత లాంటి విషయాలతో స్టేటస్ రిపోర్ట్ చేతిలో పెడితే బసవన్న తల ఊపి వచ్చిన ఈ ఈ జాతీయ సంఘాల నేతలు తెలంగాణ డిప్యూటీ సీఎం కి సింగరేణి బొగ్గు గనుల వేలం పాటలకు వ్యతిరేకం కాదని ప్రతిత్తరాలు నడిపించుకున్న మహానటులు ఏఐటియుసి ల తో పాటు మిగతా కార్మిక సంఘం నాయకులు లేరాని అన్నారు. ఈరోజు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక వర్గం పై చేస్తున్న దాడిని ఎదుర్కోవడానికి బలమైన కార్మిక ఉద్యమం అవసరమై ఉన్నది.చిన్న పెద్ద అనే ఈ గోలకు పోకుండా మిలిటెంట్ కార్మిక వర్గ పోరాటాలను నిర్మించాల్సిన అవసరం ఉన్నదన్నారు.ముఖ్యంగా ఎన్ని పాలకవర్గ పార్టీలతో ఓట్లు సీట్లు పంచుకున్న పోత్తులు పెట్టుకున్నా, దేశవ్యాప్తంగా వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను విధానాలను మార్పులను ఏఐటియుసి తో పాటు జాతీయ సంఘాలు ఇవి కూడా అడ్డుకోలేకపోయానేది వాస్తవ సత్యమన్నారు.ఇప్పటికైనా సింగరేణిలో గెలుపొందిన కార్మిక సంఘాలు మరియు జాతీయ కార్మిక సంఘాలు సింగరేణి మరియు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి మోదీ ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లాను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేయాలని విప్లవ కార్మిక సంఘాలు జేఏసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని, జాతీయ కార్మిక సంఘాలను, సింగరేణిలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలను డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో సింగరేణి గని కార్మిక సంఘం(ఎస్ జీ కే ఎస్)రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్,శ్రామిక శక్తి గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం(ఏఐఎఫ్టీయూ)రాష్ట్ర కార్యదర్శి ఎం.పోషమల్లు,టియుసిఐ రాష్ట్ర నాయకులు గోగర్లశంకర్ తదితరులు పాల్గొన్నారు...

# 2,50,000 రూపాయల ఎల్ఓసి చెక్కు అందజేత...!

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రుణపడి ఉంటా

బాధితుని తండ్రి మహమ్మద్ నజీర్



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మున్సిపాలిటీ మే 06 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీకి చెందిన మహమ్మద్ నజీర్ కుమారుడు అయాన్ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్య చికిత్స కోసం చండూరు కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి తెలియపరచగా, బాధితుడికి ఎమ్మెల్యే 2,50,000/- రూపాయల ఎల్ఓసిని మంజూరు చేపించారు..అట్టి చెక్కును బుధవారం నాడు చండూరు మున్సిపాలిటీ అతిథి గృహం నందు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అయాన్ తండ్రి నజీర్ కు అందించారు..బాధితుని తండ్రి అయిన మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ నాకు ఉన్న ఇద్దరు పిల్లలు అనారోగ్యంతో ఉన్నారని, గత నెల 20వ తేదీన మా అమ్మాయికి 2,50,000/- రూపాయలను అందించారని, ఈరోజు మళ్లీ మా బాబుకు 2,50,000/- రూపాయల ఎల్ఓసిని అందించారని, మొత్తం 2,50,000/- రూపాయల ఎల్ఓసి ని 15 రోజుల వ్యవధిలో అందించి మా పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుతున్న దేవుడు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అని,మా కుటుంబం ఎప్పుడు ఆయనకు రుణపడి ఉంటుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, కల్మికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, బుషిపాక వాసు, కో ఆప్షన్స్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, షరీఫ్, మొగుదాల వెంకన్న, భీమనపల్లి శేఖర్, పున్న ధర్మేందర్, పన్నాల లింగయ్య,భూతరాజు వేణు, ఐతరాజు మల్లేష్, పున్న సైదులు, నల్ల సత్యనారాయణ, గజ్జల కృష్ణారెడ్డి, లతీఫ్, కిరణ్, బోడ వెంకటేశం, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు...

# పెంచిన గ్యాస్ ధరలను,పెట్రోల్, డీజిల్ కొరతలకు నిరసనగ సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో



**బెల్లంపల్లి మే 06(అఖండ భూమి):**ఇటీవల కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను, పెట్రోల్,డీజిల్ కొరతకు నిరసనగా బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని కాంట చౌరస్తా వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్,పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి మాట్లాడుతూ...రాష్ట్రంలో గ్యాస్,పెట్రోల్,డీజిల్ అధిక ధరలు కొరత వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు.రాష్ట్రంలో పంట కోతల సమయంలో డీజిల్ లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.కొరతలేదని పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదన్నారు.ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ల ధరలను రూపాయలు 993 పెంచడంతో పాటు 3100కు చేరుకున్నదన్నారు.సామాన్య ప్రజలు అలాగే డీజిల్ పెట్రోల్ మీద లీటరుకు 5/-రూపాలు గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ పై 50రూపాయలు పెంచడానికి ఆయిల్ కంపెనీలు ప్రతిపాదనలు పంపించినావన్నారు. అమెరికా సామ్రాజ్యవాద విధానాలను మోడీ ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం యుద్ధంకంటే ముందు బ్యారెల్ ముడిచమరుద్దర 72డాలర్లు ఉంటే ఇప్పుడు 126 డాలర్లకు చేరుకున్నదన్నారు.తాజాగా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరల వలన హోటల్స్,రెస్టారెంట్లు,చిన్న పెద్ద ఆహార వ్యాపారాల మీద పడుతున్నదన్నారు. పెట్రోల్,డీజిల్ ధరలు పెంచినట్లయితే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ద్రవియోల్బణం పెరుగుతుంది,విమాన యాన సంస్థలు ప్రస్తుతం పెరిగిన ఇంజన ధరలకు అనుగుణంగా విమాన చార్జీలు కూడా పెంచాలని కేంద్రాన్ని కోరుతున్నాయి. అమెరికా ఇరాన్ యుద్ధం వలన భారతదేశానికి ఎలాంటి ప్రమాదం లేదని,చమురు గ్యాస్ నిలువలు ఉన్నాయని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు గ్యాస్ ధరలు పెంచుతున్నట్లు,పెట్రోల్ బంకుల వద్ద ఎందుకు బారులు తీరిన జనం ఉన్నారు.అనేదానికి ప్రభుత్వం ఇచ్చే సమాధానికి వాస్తవానికి పొంతన లేదన్నారు.అందువల్ల పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని,డిజిల్ కొరతలను తగ్గించాలని,ఆయిల్ కంపెనీల ప్రతిపాదనలు అమోదించ వద్దని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,జిల్లా సమితి సభ్యులు డిఆర్ శ్రీధర్,కొంకుల రాజేష్,రత్నం రాజం,మేకల రాజేశం,సీనియర్ నాయకులు జూపాక కొమురయ్య,మహిళా సమాఖ్య నాయకురాలు బొంతల కళారాణి,కాస్పేట స్వర్ణలత,పట్టణ కార్యవర్గ సభ్యులు బొంకూర్ రామచందర్, ఉప్పుల శంకర్,కే.తిరుపతి,ఆంధ్రుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు...




# పంట కొనుగోల్లల్లో ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని వీడాలి

మంచిర్యాలజిల్లా లక్షెట్టిపేట మండలంలో చనిపోయిన రైతుల కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి


చనిపోయిన ఒక్కొక్క రైతు కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం చెల్లించాలి

చనిపోయిన రైతు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి

ఎంసిపిఐ(యూ)పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్

**బెల్లంపల్లి మే 06(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కొత్త బస్టాండ్ లోని ఎంసిపిఐ(యూ)పార్టీ కార్యాలయంలో బుధవారం మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...పంట కొనుగోళ్లలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపు ధోరణి వెంటనే విడనాడాలని, పంట కొనగోలను తోరిగతిన పూర్తి చేయాలని పంట కొనుగోలను పూర్తి చేస్తే ఇలాంటి దారుణం జరిగేది కాదని అయనన్నారు.పంట కొనుగోలు చేయకపోవడం వల్ల అకాల వర్షం రావడం వల్ల పంటను కాపాడుకుందాం అని వెళ్ళిన మంచిర్యాల జిల్లా లక్షట్ పేట మండలంలో రైతులు చనిపోవడం అనేది చాలా బాధాకరమన్నారు.ఈ ప్రమాదంలో చనిపోయిన గండారపు వెంకటేష్,తనుగుల అభిరామ్,విలికీల లచ్చన్న,తనుగుల నాగరాజుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఒక్కో కుటుంబానికి 50లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇప్పించాలని,వాటితో పాటు చనిపోయినవారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని అయన డిమాండ్ చేసారు.ఇప్పటికైనా కూడా పంట కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.లేనియెడల మంచిర్యాల జిల్లాలోని ఉన్న రైతులందరినీ కలుపుకొని జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరిశీ చారు.ఈ కార్యక్రమంలో,దుర్గం లక్ష్మి,రాజ్ కుమార్,సబ్బని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

## కింగ్‌ఫిషర్ టవర్స్‌లో కోట్లు ఖరీదైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన ఇన్ఫీ నారాయణమూర్తి



ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్ ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరు లోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్ లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్‌లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

## మారుతి కార్ల ధరలు మరింత పైకి

4 శాతం వరకు పెంచబోతున్న సంస్థ




కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ కూడా కొనుగోలుదారులకు షాకిచ్చింది. నూతన సంవత్సరంలో వాహనాలు కొనుగోలు చేసేవారి జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి. జనవరి నుంచి కార్ల ధరలను 4 శాతం వరకు పెంచుతుండటమే ఇందుకు కార ణం. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు నాలుగు శాతం వరకు పెరగనున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకారణంగా సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా కొంతమేర ధరలు పెంచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంస్థ ఆల్టో నుంచి మల్టీ-యుటిలిటీ వాహనమైన ఇన్విక్టో మాడల్‌ను దేశీయంగా విక్రయిస్తున్నది. ఇప్పటికే హ్యుందాయ్ మోటర్ రూ.25 వేల వరకు ధరలు పెంచగా, లగ్జరీ కార్ల తయారీ సంస్థయైన మెర్సిడెజ్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీలు తమ వాహన ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి కూడా.

**మహీంద్రా, ఎంజీ కూడా..**

మహీంద్రా, ఎంజీ మోటర్ కూడా వాహన ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించాయి. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. రవాణ ఖర్చులతోపాటు ఇతర ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది.

## త్వరలో ఐపీఓకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా





దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ ఎల్‌జీ అనుబంధ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా త్వరలో ఐపీఓకు రానున్నది. ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ'కి ముసాయిదా పత్రాలు సమర్పించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఈ ఐపీఓ జరుగబోతున్నది. రూ.15,237 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళుతోంది. ఈ ఐపీఓలో ఎల్‌జీ ప్రమోటర్ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐఎన్సీ 10.18 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. మోర్గాన్ స్టాన్లీ, యాక్సిస్ క్యాపిటల్, బోఫా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ బుక్, జేపీ మోర్గాన్ సంస్థలు ఐపీఓ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27 వేల కోట్ల నిధులు సేకరించిన కొన్ని రోజులకే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళ్లడం ఆసక్తికర పరిణామం. దేశంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా.. వాషింగ్ మిషన్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు విక్రయిస్తున్నది.

## నూతన వస్త్రాలు అందజేసిన కాంగ్రెస్ నాయకులు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 5 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం లోని ఇందిరమ్మ లబ్ధిదారులు పెద్దిరెడ్డి నాగమణి భాస్కర్ రెడ్డి లకు బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆశ బోయిన శ్రీనివాస్ ,మాజీ జడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చంద్రయ్య గారి అనంతరెడ్డి లు నూతన వస్త్రాలను అందజేశారు. ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులతో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్టణ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు ముదిరాజ్, నాయకులు సిద్ధారెడ్డి, నర్సారెడ్డి, కొండ ఆంజనేయులు, షమ్మీ, అబ్రబోయిన రాజేందర్, కొండా రాములు, అబ్రబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# 7.2 కాదు.. 6.6 శాతమే!



**జీడీపీ వృద్ధి అంచనాలకు ఆర్బీఐ కోత**
**దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు**
**ద్రవ్యోల్బణం 4.8 శాతానికి పెరగొచ్చు**
**తాజా ద్రవ్యసమీక్షలో రిజర్వ్ బ్యాంక్**
**కీలక వడ్డీరేట్లు ఈసారీ యథాతథం**
**సీఆర్ఆర్ అర శాతం తగ్గింపు**

దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజా ద్రవ్యసమీక్షలో ప్రస్ఫుటంగా కనిపించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను ఆర్బీఐ తగ్గించిన జీడీపీ వృద్ధిరేటు అంచనాలే ఇందుకు నిదర్శనం. ఈసారి 6.6 శాతానికే వృద్ధిరేటు పరిమితం కావచ్చని ఆర్బీఐ పేర్కొన్నది మరి. గతంలో 7.2 శాతంగా ఈ అంచనా ఉండటం గమనార్హం. ఇప్పటికే ఈ జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో దేశ జీడీపీ అధికారిక గణాంకాలు 7 త్రైమాసికాల కనిష్ఠాన్ని తాకుతూ 5.4 శాతంగానే నమోదైన విషయం తెలిసిందే. దీనిపై కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) కూడా ఒకింత ఆందోళన వెలిబుచ్చిన సంగతి విదితమే. కాగా, అకాల వర్షాలు ఆగిపోతే, కేంద్ర ప్రభుత్వం మౌలిక రంగాభివృద్ధికి పెట్టుబడులను పెడుతూపోతే వృద్ధిరేటు తిరిగి పుంజుకోవచ్చన్న ఆశాభావాన్ని శుక్రవారం ద్రవ్యసమీక్ష అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఆయా రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో పంటలు దెబ్బతింటున్నాయని, ఇది ద్రవ్యోల్బణాన్ని మరింత ఎగదోయవచ్చన్న ఆందోళననూ కనబర్చారు. ఇదిలావుంటే ఊహించినట్టుగానే తాజా ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలోనూ రెపో రేటు జోలికి ఆర్బీఐ వెళ్లలేదు. ఆరుగురు సభ్యుల ద్రవ్యవిధాన కమిటీలో నలుగురు కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచేందుకు మొగ్గుచూపారు.

**ధరలు తగ్గవ్**

ధరలు ఇప్పట్లో తగ్గేలా లేవని ఆర్బీఐ తేల్చేసింది. ఈ క్రమంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాను పావు శాతానికిపైగా పెంచేసింది. 4.8 శాతంగా ప్రకటించింది. మునుపు ఇది 4.5 శాతంగానే ఉండటం గమనార్హం. ఇక ఆహారోత్పత్తుల ధరలు అదుపులోకి రావడం లేదని, దీంతో ఈ అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలోనూ రిటైల్ ద్రవ్యోల్బణం పెరిగేందుకే అవకాశాలున్నాయని ఆర్బీఐ గవర్నర్ దాస్ చెప్తున్నారు. 5.7 శాతంగా నమోదు కావచ్చన్నారు. అయితే జనవరి-మార్చిలో 4.5 శాతానికి దిగిరావచ్చన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ఏడాది అక్టోబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6.2 శాతానికి చేరిన సంగతి విదితమే. గత ఏడాది సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయికి వెళ్లడం ఇదే తొలిసారి. కూరగాయలు, వంటనూనెలు, పప్పుధాన్యాల రేట్లకు రెక్కలు తొడగడమే ఇందుకు కారణం.

**మ్యూల్‌హంటర్.ఏఐ**

ఆర్థిక మోసాలకు తావిస్తున్న మ్యూల్ అకౌంట్లకు అడ్డుకట్ట వేసేందుకు 'మ్యూల్‌హంటర్.ఏఐ'కి శ్రీకారం చుట్టామని, ఇందులో భాగస్వామ్యం కావాలని బ్యాంకులను ఆర్బీఐ కోరింది. డబ్బును ఎరగా చూపి అమాయకుల చేత బ్యాంకుల్లో నేరగాళ్లు తెరిపించే ఖాతాలనే మ్యూల్ అకౌంట్స్ అంటారు. అయితే క్రిమినల్స్ తమ అక్రమార్జనను ఈ ఖాతాల్లో భద్రపర్చుకొని తప్పించుకు తిరుగుతుండటాన్ని ఆర్బీఐ గుర్తించింది. ఈ ఖాతాలను కనిపెట్టి చెక్ పెట్టడంపై దృష్టి పెట్టిన రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్.. మ్యూల్‌హంటర్.ఏఐని అభివృద్ధిపర్చింది. రెండు భారీ ప్రభుత్వ రంగ బ్యాంకులతో కలిసి చేపట్టిన మ్యూల్‌హంటర్.ఏఐ పైలట్ ప్రాజెక్ట్‌లో ఉత్సాహవంతమైన ఫలితాలు వచ్చాయనీ దాస్ చెప్పారు. కాబట్టి బ్యాంకులన్నీ సహకరిస్తే ఈ అక్రమ కార్యకలాపాలకు ఇట్టే చెక్ పెట్టవచ్చన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సైతం మ్యూల్‌హంటర్.ఏఐని వినియోగిం చుకోవాలని బ్యాంకులకు సూచించింది.

**4 శాతానికి సీఆర్ఆర్ తగ్గింపు**

ద్రవ్యోల్బణం ఒత్తిళ్ల నడుమ కీలక వడ్డీరేట్ల తగ్గింపుల జోలికి వెళ్లలేకపోతున్న ఆర్బీఐ.. ఆర్థిక మందగమనం సంకేతాల మధ్య ఈసారి ద్రవ్యసమీక్షలో నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ని తగ్గించింది. తద్వారా మార్కెట్‌లో రుణ లభ్యతను పెంచింది. అర శాతం కోత పెడుతూ 4.5 శాతం నుంచి 4 శాతానికి సీఆర్ఆర్‌ను పరిమితం చేసింది. ఈ నిర్ణయం రెండు విడుతల్లో అమల్లోకి రానుండగా, డిసెంబర్ 14, 28 తేదీల్లో బ్యాంకులకు సీఆర్ఆర్ మిగులు నిధులు అందుబాటులోకి వస్తాయని ఆర్బీఐ గవర్నర్ దాస్ స్పష్టం చేశారు. దీంతో బ్యాంకుల్లోకి అదనంగా రూ.1.16 లక్షల కోట్ల నగదు నిల్వలు రానున్నాయి. 2022 మే 4న సీఆర్ఆర్‌ను 4 శాతం నుంచి 4.5 శాతానికి ఆర్బీఐ పెంచింది. మే 21 నుంచే ఆ నిర్ణయం అమల్లోకి వచ్చింది. అప్పట్నుంచి అది అలాగే ఉన్నది. కాగా, వాణిజ్య బ్యాంకులు తాము కస్టమర్ల నుంచి సేకరించిన డిపాజిట్లలో కొంతమేర బ్యాంక్ వాల్ట్స్‌లో లేదా ఆర్బీఐ వద్ద పెట్టాల్సి ఉంటుంది. ఆ మొత్తాలకు సంబంధించిన నిష్పత్తే సీఆర్ఆర్. ఇప్పుడు బ్యాంకులు తమ డిపాజిట్లలో 4 శాతం పక్కకు పెట్టాల్సి ఉంటుంది. వీటిపైన బ్యాంకులకు ఎలాంటి ఆదాయం ఉండదు. ఖాతాదారుల ప్రయోజనార్థం ఆర్బీఐ సీఆర్ఆర్‌ను అమలుపరుస్తూ ఉంటుంది. కీలక వడ్డీరేట్లు యథాతథం. వరుసగా 11వ ద్రవ్యసమీక్షలోనూ 6.5 శాతం వద్దే రెపో రేటు. ప్రవాసుల విదేశీ కరెన్సీ డిపాజిట్లను ఆకర్షించేందుకు ఆర్బీఐ వాటిపై వడ్డీరేట్లను పెంచింది. ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనమవుతున్న నేపథ్యంలో ఇది ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. వివిధ కాలపరిమితి డిపాజిట్లపై తక్షణమే పెరిగిన వడ్డీరేట్లు అమల్లోకి వచ్చాయి. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా ప్రీ-సాంక్షన్డ్ రుణాలకు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకూ ఆర్బీఐ అనుమతిచ్చింది. దీంతో రుణాల లభ్యత మరింత సులభతరమైనైట్టైంది. కాగా, త్వరలోనే ఈ నిర్ణయానికి సంబంధించిన మార్గదర్శకాలను రిజర్వ్ బ్యాంక్ విడుదల చేయనున్నది. డాలర్ ముందు రూపీ వెలవెలబోతున్న తరుణంలో విదేశీ వాణిజ్య లావాదేవీల్లో డాలర్ చలామణిని తగ్గించేలా ఏ చర్యల్నీ తీసుకోవడం లేదని ఆర్బీఐ స్పష్టం చేసింది. అయితే డాలర్ పెరుగుదల ప్రభావం వాణిజ్యంపై పడకుండా ఇతర మార్గాల్లో ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నది. కొన్ని దేశాలతో స్థానిక కరెన్సీల్లోనే పరస్పర వాణిజ్య లావాదేవీలకు ఆర్బీఐ కృషి చేస్తున్నది తెలిసిందే.

**తదుపరి ద్రవ్యసమీక్ష వచ్చే ఏడాది ఫిబ్రవరి 5-7 తేదీల్లో.**

ధరల గుర్రానికి కళ్లెం వేయాలి: దాస్ వరుసగా 11వ ద్రవ్యసమీక్షలోనూ కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచిన నేపథ్యంలో వృద్ధిరేటుకు ఊతమిచ్చేలా ఇకనైనా వడ్డీరేట్లను తగ్గించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. దీంతో ద్రవ్యోల్బణం కట్టడే తమ లక్ష్యమని, ధరల గుర్రానికి కళ్లెం వేయడంపైనే ప్రధానంగా దష్టి పెడుతాంటూ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. ఇక ఈ జూలై-సెప్టెంబర్‌లో దేశ జీడీపీ 5.4 శాతానికి పడిపోవడం, అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 6 శాతాన్ని దాటేయడంతో వృద్ధిరేటును పెంచేందుకు, ద్రవ్యోల్బణాన్ని దించేందుకు అవసరమైన అన్ని సాధనాలనూ ఉపయోగిస్తున్నామని దాస్ చెప్పారు.

**మీకు నేను హెడ్‌లైన్ కాను**

పదవీకాలం పొడిగింపుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు 'ఈ విషయంలో నేను మీకు ఏ హెడ్‌లైన్ ఇవ్వను' అంటూ దాస్ సమాధానాన్ని తోసిపుచ్చారు. ఈ నెల 10తో ఆర్బీఐ గవర్నర్‌గా దాస్ పదవీకాలం ముగియనున్నది. ఇప్పటికే దాస్ టెన్యూర్‌ను కేంద్ర ప్రభుత్వం మూడేండ్లు పెంచిన విషయం తెలిసిందే. 2021లో పదవీకాలం నెల రోజుల్లో ముగుస్తుందనగా పొడిగించారు. ఆర్బీఐ గవర్నర్‌గా ఊర్జిత్ పటేల్ రాజీనామాతో దాస్ వచ్చిన సంగతి విదితమే. ఇక ఆర్బీఐ చరిత్రలో అత్యధిక కాలం గవర్నర్‌గా పనిచేసినవారి జాబితాలో బెనగల్ రామారావు తర్వాత దాస్‌దే స్థానం. ఆర్బీఐ తదుపరి గవర్నర్ ఎవరన్నది ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో కూడిన కమిటీ నిర్ణయిస్తుంది.

**ఎవరేమన్నారు?**

ఈసారి ద్రవ్యసమీక్షలో దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థకు కలిసొచ్చే నిర్ణయాలనే ఆర్బీఐ ప్రకటించింది. సీఆర్ఆర్ తగ్గింపు, విదేశీ కరెన్సీ డిపాజిట్లపై వడ్డీరేట్ల పెంపు, పూచీకత్తులేని వ్యవసాయ రుణాల పరిమితిని పెంచడం బాగుంది.

# మార్కెట్లోకి హోండా థర్డ్ జనరేషన్ అమేజ్ రూ.7.99 లక్షల నుంచి ప్రారంభం

ప్రముఖ కార్ల తయారీ సంస్థ హోండా ఇండియా తన థర్డ్ జనరేషన్ సబ్ కంపాక్ట్ అమేజ్ కారు దేశీయ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.7.99 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమై రూ.10.89 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది. ఇవీ ఇంట్రడ్యూసరీ ధరలు అని, 45 రోజుల వరకూ బుకింగ్ చేసుకునే వారికి ఈ ధరలు వర్తిస్తాయి. వీ, వీఎక్స్, జడ్ఎక్స్ వేరియంట్లలో న్యూ అమేజ్ లభిస్తుంది. న్యూ మారుతి సుజుకి డిజైర్, హ్యుండాయ్ ఔరా, టాటా టైగోర్ వంటి పాపులర్ కంపాక్ట్ సెడాన్‌లతో పోటీ పడుతుంది. సెకండ్ లెవల్ అడాస్ షూట్ తో వస్తున్న హోండా అమేజ్ అత్యంత పాపులర్ కారు. కొల్లిషన్ మిటిగేషన్ బ్రేకింగ్, ఆటో హై బీం, అడ్వాన్స్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీపింగ్ అసిస్ట్, రోడ్ డిపార్చర్ మిటిగేషన్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఆసక్తి గల కస్టమర్లు ఆన్‌లైన్‌లో గానీ, సమీప డీలర్ల వద్ద గానీ బుక్ చేసుకోవచ్చు. 2025 జనవరి నుంచి డెలివరీలు ప్రారంభిస్తారు. హోండా న్యూ అమేజ్ కారు 1.2 లీటర్ల, ఫోర్ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ తదితర ఫీచర్లు ఉంటాయి. హోండా లేన్ వాచ్ కెమెరా ఉంటుంది. ఇది బ్లైండ్ స్పాట్ మానిటర్ మాదిరిగా పని చేస్తుంది.




**హోండా అమేజ్ వీ వేరియంట్ ఇలా**

హోండా అమేజ్ వీ వేరియంట్ ఎంట్రీ లెవెల్ కారు. పవర్ అడ్జస్టబుల్, బాడీ కలర్డ్ ఓఆర్వీఎంస్ విత్ ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్స్, 8-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, సెమీ డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, 7- అంగుళాల ఎంఐడీ ఉంటాయి. వాయిస్ కమాండ్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, టిల్ట్ స్టీరింగ్ అడ్జస్ట్, 14 అంగుళాల స్టీల్ వీల్స్ విత్ కవర్స్, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్ విత్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, ఎల్ఈడీ టెయిల్ లైట్స్, షార్క్ ఫిన్ యాంటినా ఉంటాయి. హోండా అమేజ్ వీ వేరియంట్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ రూ.8 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ రూ.9.20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఫ్యాబ్రిక్ అప్ హోల్‌స్టరీ, రేర్ ఆర్మ్ రెస్ట్ విత్ కప్ హోల్డర్స్, పెడల్ షిఫ్టర్స్ (సీవీటీ), కీ లెస్ ఎంట్రీ, ఎలక్ట్రికల్ ట్రంక్ లాక్ విత్ కీలెస్ రిలీజ్, ఆల్ ఫోర్ పవర్ విండోస్, 6 ఎయిర్ బ్యాగ్స్, ఏబీఎస్ విత్ ఈబీడీ, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్సీ), ట్రాక్షన్ కంట్రోల్, డే / నైట్ ఇన్ సైడ్ రేర్ వ్యూ మిర్రర్, 3- పాయింట్ సీట్ బెల్ట్స్, హెడ్ రీస్ట్రైంట్స్ ఫర్ ఆల్ సీట్స్, హిల్ స్టార్ట్ అసిస్ట్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్స్, రేర్ పార్కింగ్ సెన్సర్లు అండ్ కెమెరాలు ఉంటాయి.


**హోండా అమేజ్ వీఎక్స్ ఇలా**

హోండా అమేజ్ మిడ్ స్పెషిఫికేసన్ వీఎక్స్ ట్రిమ్ కారు మాన్యువల్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.9.10 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.10 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. అదనంగా ఎల్ఈడీ ప్రొజెక్టర్ ఫాగ్ లాంప్స్, 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, పవర్ ఫోల్డింగ్ వింగ్ మిర్రర్స్ తోపాటు సాటిన్ మెటాలిక్ గార్నిష్ ఆన్ డాష్ బోర్డ్, పుష్ స్టార్ట్ అండ్ స్టాప్ బటన్, ఆటో హెడ్ ల్యాంప్స్, వైపర్స్, రేర్ డీఫాగర్, రిమోట్ ఇంజిన్ స్టార్ట్ (సీవీటీ), ఆటో క్లైమేట్ కంట్రోల్ విత్ మ్యాక్స్ కూల్ మోడ్, రేర్ ఏసీ వెంట్స్, వైర్ లెస్ చార్జర్, కనెక్టెడ్ కార్ టెక్ విత్ అలెక్సా కంపాటిబిలిటీ, టూ అడిషనల్ ట్వీటర్లు, రేర్ వ్యూ కెమెరా, లేన్ వాచ్ కెమెరా ఉంటాయి.

**రూ.9.70 లక్షల నుంచి అమేజ్ జడ్ఎక్స్**

టాప్ స్పెక్ జడ్ఎక్స్ ట్రిమ్ కారు డ్యుయల్ టోన్ 15-అంగుళాల వీల్స్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి హోండా సెన్స్ అడాస్ ఫీచర్లు, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టమ్, లేన్ కీపింగ్ అసిస్ట్, ఆటో హై బీం తదితర ఫీచర్లు ఉంటాయి. రేడియంట్ రెడ్ మెటాలిక్, ఒబ్సిడియాన్ బ్లూ పెరల్, గోల్డెన్ బ్రౌన్ మెటాలిక్, మీటరాయిడ్ గ్రే మెటాలిక్, లునార్ సిల్వర్ మెటాలిక్, ప్లాటినం వైట్ పెరల్ రంగుల్లో అమేజ్ కారు లభిస్తుంది. 1.2 లీటర్ల 4-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్లలో లభిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 90 హెచ్పీ విద్యుత్ %-% 110 ఎన్ఎం టార్చ్ వెలువరిస్తుంది. సీవీటీ మోడల్ కారు లీటర్ పెట్రోల్ పై 19.46 కి.మీ, 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ 18.65 కి.మీ మైలేజీ ఇస్తుంది. మూడేండ్లు స్టాండర్డ్ వారంటీతోపాటు దాన్ని అపరిమిత దూరంతోపాటు ఏడేండ్ల వరకూ పొడిగించుకునే అవకాశం ఉంటుంది. అప్ రైట్ గ్రిల్లె, ట్విన్ పాడ్ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్, సింపుల్ అండ్ నీట్ బంపర్ డిజైన్ విత్ ప్రొజెక్టర్ ఫాగ్ ల్యాంప్స్ తదితర ఫీచర్లు ఉంటాయి.

## కొత్త కలర్ ఆప్షన్‌లో మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా మోటరోలా ఎడ్జ్ 50 నియో



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు కొత్త కలర్ ఆప్షన్ లో తీసుకొస్తున్నది. పాంటోన్ కలర్ మొచ్చా మౌజ్ రంగులో వచ్చే ఏడాది వస్తాయని తెలిపింది. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీం ఎల్టీపీఓ పోలెడ్ మెయిన్ డిస్ ప్లే, 4-అంగుళాల కవర్ స్క్రీన్, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ 6.4 అంగుళాల ఫ్లాట్ ఎల్టీపీఓ పోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటాయి. మొచ్చా మౌజ్ కలర్ ఆప్షన్ లో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో మాత్రమే లభిస్తాయి. భారత్ మార్కెట్లో లభిస్తుందా? లేదా? అన్న సంగతి వెల్లడి కాలేదు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ మిడ్ నైట్ బ్లూ, స్ప్రింగ్ గ్రీన్, పీచ్ ఫజ్ కలర్ ఆప్షన్లు, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ నాటికల్ బ్లూ, పయోంకియా, లాట్టే, గ్రిసైల్లె షేడ్స్ లో ఆవిష్కరించారు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.99,999లకు లభిస్తుంది. 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీం మెయిన్ స్క్రీన్, 4 అంగుళాల ఔటర్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ ఎస్వోసీ, 45 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 4000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. డ్యుయల్ 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరాలు, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559